

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159


KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 342 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం - 16 - మే - 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


### మోదీని అనుకరించారంటూ

## పాక్ ప్రధానిపై నెటిజన్ల సెటైర్లు

- పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సియాల్‌కోట్ ఆర్మీ బేస్ సందర్శన
- మోదీ ఆదంపూర్ ఎయిర్‌బేస్ పర్యటన మరుసటి రోజే ఈ ఘటన
- "భారత్ చేతిలో దెబ్బతిన్నా పాకిస్థాన్ సంబరాలు చేసుకుంటోంది"
- మోదీని కాపీ కొట్టారంటూ షెహబాజ్‌పై నెటిజన్ల తీవ్ర ట్రోలింగ్
- 'ఆపరేషన్ సిందూర్'లో భారత బలగాల సేవలను ఆయన ప్రశంసించారు.



ఢిల్లీ: పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ సామాజిక మాధ్యమాల్లో తీవ్ర విమర్శల పాలవుతున్నారు. ఆయన సియాల్‌కోట్‌లోని ఒక సైనిక స్థావరాన్ని సందర్శించడమే ఇందుకు కారణం. భారత ప్రధాని నరేంద్ర మోదీని ఆయన అనుకరించారంటూ నెటిజన్లు మీమ్స్, వ్యంగ్యాస్త్రాలతో విరుచుకుపడుతున్నారు. ఈ పరిణామం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండు రోజుల క్రితం పంజాబ్‌లోని ఆదంపూర్ ఎయిర్‌బేస్‌ను సందర్శించి సైనికులతో ముచ్చటించారు. 'ఆపరేషన్ సిందూర్'లో భారత బలగాల సేవలను ఆయన ప్రశంసించారు. దీనికి మరుసటి రోజే, బుధవారం, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సియాల్‌కోట్‌లోని పస్రూర్ కంటోన్మెంట్‌ను సందర్శించారు. భారత దాడుల్లో దెబ్బతిన్నట్లు చెబుతున్న సైనిక స్థావరాన్ని ఆయన పరిశీలించి, అక్కడి సైనికులతో మాట్లాడారు. ఈ రెండు పర్యటనల మధ్య సారూప్యతను గమనించిన నెటిజన్లు షెహబాజ్ షరీఫ్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నారు. మోదీ చర్యలను షెహబాజ్ అనుకరించారంటూ సామాజిక మాధ్యమాల్లో

### జూన్ 2న తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో యువ కవుల సమ్మేళనం..



- తెలంగాణ నేల మీద అనేక గొప్ప కవులు, కవయిత్రులు తమ రచనల ద్వారా సామాజంలో చైతన్యాన్ని రగిలించారని,
- రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సాహిత్యానికి కనీస గౌరవం ఇవ్వడం లేదని విమర్శించారు.

హైదరాబాద్ : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2వ తేదీన యువ కవుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ జాగృతి ప్రకటించింది. తెలంగాణ సారస్వత పరిషత్‌లో జరగనున్న ఈ సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్‌ను గురువారం నాడు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ

### పాక్ పై ఆపరేషన్

## సిందూర్ చేపట్టిన భారత్

- పాక్ గగనతల రక్షణను ఛేదించి ఉగ్ర స్థావరాలపై విజయవంతమైన దాడులు
- కీలకపాత్ర పోషించిన స్వదేశీ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ, దేశీయ తయారీ ఆయుధాలు
- పాకిస్థాన్ దుందుడుకు చర్యలను సమర్థవంతంగా తిప్పికొట్టడమే
- భారత ఎలక్ట్రానిక్ యుద్ధ తంత్ర నైపుణ్యానికి, సాంకేతిక ఆధిక్యతకు నిదర్శనమని ప్రభుత్వం ప్రకటించింది.



ఢిల్లీ: భారత రక్షణ రంగ స్వదేశీ పరిజ్ఞానం

మరోసారి తన సత్తా చాటింది. పాకిస్థాన్ దుందుడుకు చర్యలను సమర్థవంతంగా తిప్పికొట్టడమే కాకుండా, శత్రు భూభాగంలోని ఉగ్ర స్థావరాలపై విజయవంతమైన దాడులు నిర్వహించడంలో దేశీయంగా అభివృద్ధి చేసిన రక్షణ వ్యవస్థలు కీలక పాత్ర పోషించాయి. ఈ పరిణామాలు భారత సాంకేతిక సామర్థ్యానికి, వ్యూహాత్మక ప్రణాళికకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

#### పాక్ గగనతల రక్షణ ఛేదనలో భారత నైపుణ్యం

మే 7న, కేవలం 23 నిమిషాల వ్యవధిలో, భారత వాయుసేన (ఐఏఎఫ్) పాకిస్థాన్ వద్ద ఉన్న చైనా తయారీ గగనతల రక్షణ (ఏడీ) వ్యవస్థలను ఏమార్చి, వాటిని పనిచేయకుండా జామ్ చేసి, తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై విజయవంతంగా దాడులు నిర్వహించింది.

### రాష్ట్రపతికి సుప్రీంకోర్టు డెడ్‌లైన్ పెట్టొచ్చా..?

#### ప్రథమ మహిళ ప్రశ్న



- కేంద్రానికి వ్యతిరేకంగా దుర్వినియోగం చేస్తున్నాయా?'
- గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం
- 'రాజ్యాంగంలోని రాష్ట్రపతి లేదా గవర్నర్ అధికారాలను ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టు

ఢిల్లీ: రాష్ట్ర గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట టైమ్ లైన్ విధిస్తూ ఇటీవలే సుప్రీం కోర్టు సంచలన తీర్పు వెలువరించిన

### రూ.4.95 లక్షల కోట్ల పెట్టుబడులకు

# ఆమోదం తెలిపాం

## ఏపీలో పారిశ్రామిక ప్రగతికి కొత్త ఊపు

- రూ.33 వేల కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపీబీ గ్రీన్ సిగ్నల్
- పరిశ్రమల ఆకర్షణే లక్ష్యమన్న సీఎం చంద్రబాబు
- గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రంపై విశ్వాసం కోల్పోయిన పారిశ్రామికవేత్తలను తిరిగి ఆకర్షించడంలో ప్రభుత్వం
- సుమారు రూ. 33 వేల కోట్లకు పైగా విలువైన 19 పారిశ్రామిక ప్రాజెక్టులకు ఆమోదం



అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం సచివాలయంలో జరిగిన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) 6వ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

### వీరయ్యచౌదరి కుటుంబాన్ని పరామర్శించిన లోకేశ్



- వీరయ్యచౌదరి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది
- హత్య కేసు నిందితులను కఠినంగా శిక్షిస్తామని హామీ
- యువగళం పాదయాత్ర సమయంలో తనతో పాటు అడుగులు వేశారని

అమరావతి : ఇటీవల ఒంగోలులో దారుణహత్యకు గురైన టీడీపీ నేత, మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి కుటుంబ సభ్యులను

### ప్రయాణికులపై మెట్రో బాదుడు




- ప్రయాణికులపై హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ ఛార్జీల వడ్డింపునకు రంగం సిద్ధమైంది.
- హైదరాబాద్ మెట్రో రైలు సంస్థకు భారీ నష్టం వాటిల్లుతోంది.
- హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది.

హైదరాబాద్, మే 15: మెట్రో రైలులో ప్రయాణించే ప్రయాణికులకు ఎల్ అండ్ టీ సంస్థ షాకింగ్ న్యూస్ చెప్పింది.

### సరస్వతీ నది పుష్కర స్నానమాచరించిన

## సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో సరస్వతీ నది పుష్కరాలు
- గురువారం వైభవంగా ప్రారంభమైన పుష్కరాలు
- త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు
- 10 అడుగుల సరస్వతీదేవి విగ్రహాన్ని, 86 గదుల వసతి సముదాయాన్ని ప్రారంభించిన సీఎం




హైదరాబాద్: తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో సరస్వతీ నది పుష్కరాలు గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గోదావరి, ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహినిగా ప్రవహించే సరస్వతీ నది కలిసే త్రివేణి సంగమం వద్ద ఈ పుష్కర వేడుకలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుష్కరాల్లో పాల్గొన్నారు. గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితరులు పవిత్ర త్రివేణి సంగమంలో పుష్కర స్నానం ఆచరించారు. అనంతరం నదీమతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, హారతి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నూతనంగా ప్రతిష్ఠించిన 10 అడుగుల సరస్వతీదేవి విగ్రహాన్ని, భక్తుల సౌకర్యార్థం నిర్మించిన 86 గదుల నూతన వసతి సముదాయాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం, బృహస్పతి (గురువు) మిథున రాశిలోకి ప్రవేశించడంతో సరస్వతీ నదికి పుష్కరాలు వస్తాయి. బుధవారం రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిథున

### మోదీ, నితీశ్...

## చాతనైతే నన్ను ఆపండి



బీహార్ లో రాహుల్ గాంధీ పర్యటన

#### దర్భంగాలో కాంగ్రెస్ అగ్రనేతను అడ్డుకున్న పోలీసులు

#### విద్యార్థులతో మాట్లాడడం ఎప్పటి నుంచి నేరంగా మారిందన్న రాహుల్

ఢిల్లీ: బీహార్ పర్యటనలో ఉన్న కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రధాని మోదీ, సీఎం నితీశ్ కుమార్ లపై ధ్వజమెత్తారు. దర్భంగాలోని అంబేద్కర్ హాస్టల్‌లో విద్యార్థులతో 'శిక్షా న్యాయ్ సంవాద్' పేరిట తలపెట్టిన ముఖాముఖి కార్యక్రమానికి వెళుతున్న ఆయనను పోలీసులు అడ్డుకున్నారు. ఈ ఘటన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. పోలీసుల ఆటంకాలను అధిగమించి హాస్టల్ ప్రాంగణంలోకి ప్రవేశించిన రాహుల్ గాంధీ, బీహార్‌లోని ఎన్డీయే ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. దర్భంగాలోని అంబేద్కర్ హాస్టల్ వెలుపల ఈ ఘటన చోటుచేసుకుంది. రాహుల్ గాంధీ కాన్వాయ్‌ను పోలీసులు హాస్టల్ ప్రాంగణంలోకి ప్రవేశించకుండా నిలువరించారు. దీంతో కొంతసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అయినప్పటికీ, రాహుల్ గాంధీ పట్టువీడకుండా,

### మోదీని అనుకరించారంటూ

# పాక్ ప్రధానిపై నెటిజన్లు సెటైర్లు

జోకులు పేలుతున్నాయి. “భారత్ చేతిలో దెబ్బతిన్నా పాకిస్థాన్ సంబరాలు చేసుకుంటోంది” అని కొందరు ఎద్దేవా చేయగా, “ఓటమిని కూడా వేడుకగా జరుపుకుంటారా?” అంటూ మరికొందరు విమర్శించారు. ఈ పర్యటనకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. గతంలోనూ పాకిస్థాన్, భారత్ తీసుకున్న పలు నిర్ణయాలను అనుకరించిన సందర్భాలు న్నాయని నెటిజన్లు గుర్తుచే స్తున్నారు. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తలెత్తినప్పుడు, భారత్ కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థానీయులకు వీసాల రద్దు, ఆ దేశ హైకమిషన్ కార్యాలయంలో దౌత్య సిబ్బంది తగ్గింపు, అటారీ సరిహద్దు మూసివేత వంటి చర్యలను ప్రకటించింది. దీని తర్వాత కొద్ది రోజులకే పాకిస్థాన్ కూడా దాదాపు అవే తరహా నిర్ణయాలను ప్రకటించింది. వాఘా సరిహద్దును మూసివేయడం, భారత దౌత్య సిబ్బందిని తగ్గించడం, భారతీయులకు వీసాలు రద్దు చేయడం వంటి చర్యలు తీసుకుంది. అప్పుడు కూడా పాకిస్థాన్‌పై ఇలాగే విమర్శలు వెల్లువెత్తాయి.

## మోదీ, నితీశ్...

# చాతనైతే నన్ను ఆపండి

పోలీసుల అడ్డంకులను దాటుకుని హాస్టల్‌లోకి ప్రవేశించారు. అక్కడ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, బీహార్‌లోని నితీశ్ కుమార్ ప్రభుత్వాన్ని “డబుల్ ఇంజిన్ ధోకాబాజ్ సర్కార్” (డబుల్ ఇంజిన్ మోసపూరిత ప్రభుత్వం) అంటూ తీవ్రస్థాయిలో విమర్శించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే సామాజిక న్యాయం అమలు చేసి తీరుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌లను ఉద్దేశించి రాహుల్ గాంధీ సవాల్ విసిరారు. “నితీశ్ జీ, మోదీ జీ, ఆపగలిగితే ఆపండి. కులగణన తుఫాను సామాజిక న్యాయం, విద్య, ఉపాధి రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురాబోతోంది,” అని ఆయన హిందీలో ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పేర్కొన్నారు. “బీహార్ పోలీసులు నన్ను అడ్డుకోవడానికి ప్రయత్నించారు. కానీ వారు నన్ను ఆపలేకపోయారు, ఎందుకంటే మీ (మైనారిటీ వర్గం) శక్తి నన్ను కాపాడుతోంది. దేశంలో కులగణన చేపట్టాలని మేము ప్రధాని మోదీకి చెప్పాం. మీ ఒత్తిడి వల్లే ప్రధాని మోదీ కులగణన ప్రకటించారు. మీ ఒత్తిడికి భయపడి ఆయన రాజ్యాంగాన్ని నుదుటిపై పెట్టుకున్నారు. కానీ వారి ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి, మైనారిటీలకు వ్యతిరేకమైనది. ఇది అదానీ-అంబానీల ప్రభుత్వం, మీది కాదు,” అని రాహుల్ గాంధీ ఆరోపించారు. “భారత్‌లో, బీహార్‌లో మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే, మీకు దక్కాల్సినవన్నీ అమలు చేస్తామని నేను హామీ ఇస్తున్నాను,” అని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌ను ప్రశ్నిస్తూ, “బీహార్‌లోని ఎన్డీయే ‘డబుల్ ఇంజిన్ ధోకాబాజ్ సర్కార్’ నన్ను అంబేద్కర్ హాస్టల్‌లో దళిత, వెనుకబడిన విద్యార్థులతో సంభాషించకుండా అడ్డుకుంటోంది. విద్యార్థులతో మాట్లాడడం ఎప్పటి నుంచి నేరంగా మారింది? నితీశ్ జీ, మీరు దేనికి భయపడుతున్నారు? బీహార్‌లో విద్య, సామాజిక న్యాయం పరిస్థితిని దాచిపెట్టాలనుకుంటున్నారా?” అని రాహుల్ గాంధీ ఎక్స్‌లో నిలదీశారు. “భారతదేశం ప్రజాస్వామ్య దేశం, ఇది రాజ్యాంగం ద్వారా నడుస్తుంది, నియంతృత్వం ద్వారా కాదు! సామాజిక న్యాయం, విద్య కోసం మా గొంతును వినిపించకుండా ఎవరూ మమ్మల్ని ఆపలేరు,” అని ఆయన మరో పోస్ట్‌లో పేర్కొన్నారు.

### రాష్ట్రపతికి సుప్రీంకోర్టు

# డెడ్‌లైన్ పెట్టొచ్చా..? ప్రథమ మహిళ ప్రశ్న

విషయం తెలిసిందే. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. దీనిపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తాజాగా స్పందించారు. ఈ మేరకు రాష్ట్రపతి, గవర్నర్‌కు సుప్రీంకోర్టు డెడ్‌లైన్ పెట్టొచ్చా..? అని ప్రశ్నించారు. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేదీ లేనప్పుడు కోర్టు తీర్పు ఎలా ఇచ్చిందన్నారు. ‘రాజ్యాంగంలోని రాష్ట్రపతి లేదా గవర్నర్ అధికారాలను ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టు తన సొంత అధికారాలతో ఎలా భర్తీ చేయగలదు..? సుప్రీంకోర్టుకు ఉన్న ప్లీనరీ అధికారాలను రాష్ట్రాలు.. కేంద్రానికి వ్యతిరేకంగా దుర్వినియోగం చేస్తున్నాయా?’ వంటి రాజ్యాంగంలోని ఆర్టికల్ 143(1) కింద పలు ప్రశ్నలు వేసినట్లు ఇండియా టుడే నివేదించింది. ఈ ప్రశ్నలపై న్యాయస్థానం తమ అభిప్రాయాలను తెలియజేయాలని అడిగినట్లు తెలుస్తోంది.

### రాష్ట్రపతి అడిగిన ప్రశ్నలు ఇవే..

రాష్ట్రపతి, గవర్నర్‌కు కోర్టులు గడువు ఎలా నిర్దేశిస్తాయి? రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 కింద బిల్లును సమర్పించినప్పుడు గవర్నర్ ముందున్న రాజ్యాంగపరమైన ఎంపికలేంటి? రాజ్యాంగంలోని రాష్ట్రపతి లేదా గవర్నర్ అధికారాలను ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టు తన సొంత అధికారాలతో ఎలా భర్తీ చేయగలదు? సుప్రీంకోర్టుకు ఉన్న ప్లీనరీ అధికారాలను రాష్ట్రాలు కేంద్రానికి వ్యతిరేకంగా దుర్వినియోగం చేస్తున్నాయా? రాజ్యాంగంలోని 361వ అధికరణం, 200వ అధికరణం కింద గవర్నర్ చర్యలకు సంబంధించి న్యాయ సమీక్షపై పూర్తి నిషేధం విధిస్తుందా? ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి, ఆర్టికల్ 200 కింద గవర్నర్ రాజ్యాంగ విచక్షణాధికారం ఉపయోగించడం న్యాయబద్ధమేనా? రాజ్యాంగంలో రాష్ట్రపతి అధికారాల మేరకు ఆర్టికల్ 143 కింద సుప్రీం కోర్టు సలహాను పొందడానికి లేదా గవర్నర్, రాష్ట్రపతి అనుమతి కోసం బిల్లును రిజర్వ్ చేయడం లేదా ఇతర విధంగా సుప్రీంకోర్టు అభిప్రాయం పొందడం అవసరమా?

### సరస్వతీ నది పుష్కర స్నానమాచరించిన

# సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు

రాశిలోకి ప్రవేశించి పుష్కర కాలం ఆరంభమైనప్పటికీ, కాళేశ్వరం ఆలయ అర్చకుల సూచన మేరకు గురువారం సూర్యోదయం నుంచి భక్తులు పుష్కర స్నానాలు ఆచరించడం మొదలుపెట్టారు. గురువారం వేకువజామున 5.44 గంటలకు శ్రీగురు మదనానంద సరస్వతి పీఠాధిపతి మాధవానంద సరస్వతి సరస్వతి ఘాట్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కరాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ పుష్కరాలు ఈ నెల 26వ తేదీ వరకు కొనసాగుతాయి. పుష్కరాల సందర్భంగా ప్రతిరోజూ సాయంత్రం 6.45 గంటల నుంచి 7.35 గంటల వరకు సరస్వతి ఘాట్ వద్ద సరస్వతి నవరత్న మాల హారతి కార్యక్రమం నిర్వహిస్తారు. దీంతో పాటు వివిధ కళా, సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు. భక్తుల వసతి కోసం రుసుము చెల్లించి బస చేసేందుకు వీలుగా తాత్కాలిక టెంట్ సిటీని కూడా నిర్మించారు. పుష్కరాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.35 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో భక్తులకు తాగునీటి సౌకర్యం, పారిశుధ్య నిర్వహణ, స్నానఘట్టాల నిర్మాణం, రహదారుల మరమ్మతులు, వాహనాల పార్కింగ్ వంటి విస్తృతమైన ఏర్పాట్లు చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి కాళేశ్వరానికి ఆర్టీసీ ప్రత్యేక బస్సు సర్వీసులను నడుపుతోంది. పుష్కరాల సమయంలో ప్రతిరోజూ సగటున లక్షన్నర మంది భక్తులు వస్తారని దేవాదాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

### జూన్ 2న తెలంగాణ జాగృతి

# ఆధ్వర్యంలో యువ కవుల సమ్మేళనం..




తెలంగాణ జీవనశైలి విశిష్టతను చాటి చెప్పడంతో పాటు యువతలో సాహితీ స్పృహను, చైతన్యాన్ని పెంపొందించడానికి ఈ యువ కవి సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ తాత్వికతను, చరిత్రక నేపథ్యాన్ని, సాంస్కృతిక వైభవాన్ని, సౌభ్రాతృత్వాన్ని, సహనశీలతను, సమగ్రతను, సమాజంలో ఉండే సమిష్టితత్వాన్ని ప్రతిబింబించేలా యువ కవులు తమ కలాలకు పదును పెట్టాలని కవిత పిలుపునిచ్చారు. పాల్గొన దలచిన కవులు, కవయిత్రులు 35 ఏళ్ల లోపువారు అయి ఉండాలి. తెలుగు, హిందీ ఇంగ్లీష్, ఉర్దూలలో కవితలు వినిపించవచ్చు. నమోదు చేయించుకోవడానికి కవులు తమ వివరాలతో ఈ నెల 26 లోపు కు మెయిల్ చేయాలి. కవులు తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమ చరిత్రను, పోరాట స్ఫూర్తిని చాటిచెప్పాలని కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ నేల మీద అనేక గొప్ప కవులు, కవయిత్రులు తమ రచనల ద్వారా సామాజంలో చైతన్యాన్ని రగిలించారని, ఆ పరంపరంను కొనసాగించడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. గోల్కొండ కవుల సంచిక ద్వారా సురవరం ప్రతాప్ రెడ్డి తెలంగాణ రచయితలు, కవులు, కవయిత్రుల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పారని, ఆ స్ఫూర్తితో తాము ముందుకు సాగుతున్నట్లు తెలియజేశారు. అయితే, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సాహిత్యానికి కనీస గౌరవం ఇవ్వడం లేదని విమర్శించారు. దాశరథి శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం దున్నపోతు మీద వాన పడ్డట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. అలాగే, జానపదానికి గౌరవం దక్కడం కోసం జీవితాంతం కృషి చేసిన బిరుదురాజు శత జయంతి కు రాష్ట్ర ప్రభుత్వం కనీస గౌరవం ఇవ్వలేదని, గొప్ప కవులు, కళాకారులు సమాజానికి చేసిన సేవలను ప్రభుత్వం విస్మరించడం తగదని సూచించారు. ఈ కార్యక్రమంలో కవులు కాంచనపల్లి, వనపట్ల సుబ్బయ్య, ఘనపురం దేవేందర్, జాగృతి నాయకులు నవీన్ ఆచారి, శ్రీధర్ రావు, మనోజ్ గౌడ్, లలిత యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.4.95 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం

మొదటి పేజి తరువాయి

సుమారు రూ. 33 వేల కోట్లకు పైగా విలువైన 19 పారిశ్రామిక ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఈ పెట్టుబడులు ప్రధానంగా ఎనర్జీ, టూరిజం, ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో రానున్నాయి. వీటి ద్వారా సుమారు 35 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు దక్కుతాయని అంచనా. గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్రంపై విశ్వాసం కోల్పోయిన పారిశ్రామికవేత్తలను తిరిగి ఆకర్షించడంలో ప్రభుత్వం చేస్తున్న కృషి ఫలిస్తున్నట్లు ఈ పరిణామాలు సూచిస్తున్నాయి. గడచిన 11 నెలల కాలంలో ఎస్ఐపీబీ ఆరుసార్లు సమావేశమై, మొత్తం 76 ప్రాజెక్టులకు పచ్చజెండా ఊపింది. వీటి ద్వారా రాష్ట్రానికి రూ.4,95,796 కోట్ల పెట్టుబడులు రానుండగా, 4,50,934 మందికి ఉపాధి లభించనుంది. ఇప్పటికే కొన్ని సంస్థలు శంకుస్థాపనలు కూడా పూర్తిచేశాయి.



6వ ఎస్ఐపీబీ ఆమోదం తెలిపిన పెట్టుబడుల వివరాలు :

6వ ఎస్ఐపీబీ సమావేశంలో వివిధ రంగాలకు చెందిన మొత్తం 19 సంస్థలకు సంబంధించి రూ. 33,720 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. వీటి ద్వారా 34,621 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి.

ఐ అండ్ సి డిపార్ట్‌మెంట్:

1) డెక్కన్ ఫైన్ కెమికల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ : కుమరవరం, అనకాపల్లి జిల్లా - రూ.1,560 కోట్ల పెట్టుబడులు, 1,800 ఉద్యోగాలు

2) భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ : పాలసముద్రం, శ్రీ సత్యసాయి జిల్లా - రూ.1,400 కోట్ల పెట్టుబడులు, 800 ఉద్యోగాలు

3) పీయూఆర్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ : ఓర్వకల్, కర్నూలు జిల్లా - రూ.1,286 కోట్ల పెట్టుబడులు, 1,200 ఉద్యోగాలు

4) బ్లూ జెట్ హెల్త్ కేర్ లిమిటెడ్ : రాంబిల్లి, అనకాపల్లి జిల్లా - రూ.2,300 కోట్ల పెట్టుబడులు, 1,750 ఉద్యోగాలు

5) జుపిటర్ రెన్యూవబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ : రాంబిల్లి, అనకాపల్లి జిల్లా - రూ.2,700 కోట్ల పెట్టుబడులు, 2,216 ఉద్యోగాలు

టెక్స్‌టైల్ డిపార్ట్‌మెంట్:

6) రాంభద్ర ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ : తణుకు, పశ్చిమ గోదావరి జిల్లా - రూ.228 కోట్ల పెట్టుబడులు, 250 ఉద్యోగాలు

7) మోహన్ స్పింటెక్స్ : మాలవల్లి, కృష్ణా జిల్లా - రూ.482 కోట్ల పెట్టుబడులు, 1,525 ఉద్యోగాలు

8) ఏటీసీ టైర్స్ ఏపీ ప్రైవేట్ లిమిటెడ్ : అచ్యుతాపురం, అనకాపల్లి జిల్లా - రూ.1,779 కోట్ల పెట్టుబడులు, 600 ఉద్యోగాలు

ఏపీఐఐసీ డిపార్ట్‌మెంట్:

9) వింగ్‌టెక్ మొబైల్ కమ్యూనికేషన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ : తిరుపతి జిల్లా - రూ.1,061 కోట్ల పెట్టుబడులు, 10,098 ఉద్యోగాలు

10) అలీప్ కుప్పం : చిత్తూరు జిల్లా - రూ.5 కోట్ల పెట్టుబడులు, 1,500 ఉద్యోగాలు

ఎనర్జీ డిపార్ట్‌మెంట్:

11) నితిన్ సాయి కనస్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ : ఏలూరు జిల్లా - రూ.150 కోట్ల పెట్టుబడులు, 500 ఉద్యోగాలు

12) దేశ్‌రాజ్ సోలార్ ఎనర్జీ ప్రైవే

ట్ లిమిటెడ్ : అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలు - రూ.2,920 కోట్ల పెట్టుబడులు, 230 ఉద్యోగాలు

13) ఆంప్లస్ ఎనర్జీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ : కడప జిల్లా - రూ.3,941 కోట్ల పెట్టుబడులు, 260 ఉద్యోగాలు

14) బొండాడ ఇంజినీరింగ్ లిమిటెడ్ : అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలు - రూ.9,000 కోట్ల పెట్టుబడులు, 3,900 ఉద్యోగాలు

టూరిజం డిపార్ట్‌మెంట్:

15) బెంగాల్ అల్టిమేట్ రిసార్ట్స్ ఎల్ఎల్ పి: తిరుపతి - రూ.150 కోట్ల పెట్టుబడులు, 350 ఉద్యోగాలు

16) స్రవంతి హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ : తిరుపతి - రూ.327 కోట్ల పెట్టుబడులు, 570 ఉద్యోగాలు

17) వరుణ్ హాస్పటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ : విశాఖపట్నం - రూ.899 కోట్ల పెట్టుబడులు, 1,300 ఉద్యోగాలు

ఐటీ డిపార్ట్‌మెంట్:

18) డైకిన్ ఎయిర్ కండిషనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ : శ్రీసిటీ, తిరుపతి జిల్లా - రూ.2,475 కోట్ల పెట్టుబడులు, 5,150 ఉద్యోగాలు

19) సెన్స్‌రెమ్ ఫోటోనిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ : కర్నూలు జిల్లా - రూ.1,057 కోట్ల పెట్టుబడులు, 622 ఉద్యోగాలు

# పాక్ పై ఆపరేషన్ సిందూర్ చేపట్టిన భారత్

మొదటి పేజి తరువాయి

పాకిస్థాన్ హెచ్‌క్యూ-9 క్షిపణి బ్యాటరీలు, రాడార్ వ్యవస్థలు భారత దాడిని పసిగట్టడంలో విఫలమయ్యాయి. ఇది భారత ఎలక్ట్రానిక్ యుద్ధ తంత్ర నైపుణ్యానికి, సాంకేతిక ఆధిక్యతకు నిదర్శనమని ప్రభుత్వం ప్రకటించింది.




శత్రు దాడుల తిప్పికొట్టడంలో స్వదేశీ వ్యవస్థల విజయం

గత వారం తీవ్ర ఉద్రిక్తతల మధ్య, పాకిస్థాన్ ప్రతీకారంగా ప్రయోగించిన పలు క్షిపణులు, డ్రోన్లను భారత ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ సమర్థవంతంగా నిర్వీర్యం చేసింది. చైనా తయారీ పీఎల్-15 క్షిపణులు, టర్కీ మూలాలున్న బైకర్ యిహా కమికాజే డ్రోన్లు, అసిస్‌గార్డ్ సోంగర్ డ్రోన్ల వంటి అత్యాధునిక విదేశీ ఆయుధాలను పాక్ ప్రయోగించినప్పటికీ, భారత స్వదేశీ గగనతల రక్షణ నెట్‌వర్క్ ముందు అవి దిగదుడుపే అయ్యాయి.

ఆపరేషన్ సింధూర్: స్వదేశీ సాంకేతికతకు పెద్ద పీట

‘ఆపరేషన్ సింధూర్’లో భాగంగా, ఐఏఎఫ్ యొక్క పూర్తిస్థాయి ఆటోమేటెడ్ ఇంటిగ్రేటెడ్ ఎయిర్ కమాండ్ అండ్ కంట్రోల్ సిస్టమ్ (ఐఏసీసీఎస్), ఆర్మీకి చెందిన ‘ఆకాశ్‌తీర్’ వ్యవస్థలు కీలకపాత్ర పోషించాయి. ప్రభుత్వ రంగ సంస్థ భారత్ ఎలక్ట్రానిక్స్ (బీఈఎల్) అభివృద్ధి చేసిన ఆకాశ్‌తీర్, వివిధ రాడార్లను, గగనతల రక్షణ ఆయుధ వ్యవస్థలను అనుసంధానించి, గగనతల వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు అందించింది. “ఆకాశ్‌తీర్ వ్యవస్థ వినియోగదారుల అంచనాలను మించి పనిచేసి, ప్రస్తుత ఘర్షణ సమయంలో భారత్‌కు పటిష్టమైన వాయు రక్షణ కల్పించింది” అని బీఈఎల్ ‘ఎక్స్’ లో పేర్కొంది.

ఆకాశ్ అదుర్స్

ఈ బహుళ అంచెల రక్షణ కవచంలో స్వదేశీ ‘ఆకాశ్’ క్షిపణి వ్యవస్థ (25 కి.మీ. పరిధి) ప్రముఖ పాత్ర పోషించింది. దీనితో పాటు రష్యాకు చెందిన ఎస్-400 ‘ట్రయంఫ్’, ఇజ్రాయెల్‌తో సంయుక్తంగా అభివృద్ధి చేసిన బరాక్-8, పెచోరా క్షిపణులు, ఎల్-70 గన్‌లు, ఇగ్లా-ఎస్ క్షిపణులు, సమీకృత డ్రోన్ గుర్తింపు, నిరోధక వ్యవస్థలు కూడా ఈ నెట్‌వర్క్‌లో భాగమే. ఈ స్వదేశీ, విదేశీ వ్యవస్థల సమన్వయం మే 9, 10 తేదీలలో పాక్ వాయుసేన దాడుల నుంచి భారత వైమానిక స్థావరాలు, లాజిస్టిక్ కేంద్రాలను కాపాడటంలో విజయవంతమైంది. ఇస్రోకు చెందిన కనీసం 10 ఉపగ్రహాలు కూడా నిరంతర పర్యవేక్షణలో పాలుపంచుకున్నాయి.

కచ్చితమైన దాడులు, స్వదేశీ ఆయుధాల వినియోగం

కాల్పుల విరమణకు ముందు, పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది వైమానిక స్థావరాలు, రాడార్ సైట్లపై భారత్ కచ్చితమైన దాడులు చేసింది. ఇందులో బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణులు, ఇతర సుదూర శ్రేణి స్వదేశీ గైడెడ్ ఆయుధాలు, డ్రోన్లు కీలక పాత్ర పోషించాయి. ఈ దాడులన్నీ భారత ఆస్తులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా, అత్యంత ప్రభావవంతంగా, రాజకీయంగా సమతుల్యంగా జరిగాయని ప్రభుత్వ ప్రకటన వివరించింది.

రక్షణ స్వదేశీకరణకు లభించిన ధృవీకరణ

‘ఆపరేషన్ సిందూర్’ కేవలం వ్యూహాత్మక విజయమే కాదు, భారత రక్షణ స్వదేశీకరణ విధానాలకు లభించిన గొప్ప ధృవీకరణ అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. గగనతల రక్షణ వ్యవస్థలు మొదలుకుని... డ్రోన్లు, కౌంటర్-యూఏఎస్ సామర్థ్యాల నుంచి నెట్-సెంట్రిక్ యుద్ధ తంత్ర వేదికల వరకు, ప్రతిచోటా స్వదేశీ సాంకేతికత తన సత్తా చాటింది. అరాచక యుద్ధ రీతికి ఇది ఒక బ్యాలెన్స్ డ్ సైనిక ప్రతిస్పందన అని, భారత్ తన సొంత ఆవిష్కరణలు, దృఢమైన ప్రభుత్వ మద్దతు, స్వదేశీ ప్రజల ప్రతిభతో ఎలాంటి సవాల్‌కైనా సన్నద్ధంగా ఉందని ఈ ఆపరేషన్ నిరూపించింది.

# ప్రయాణికులపై మెట్రో బాదుడు

మొదటి పేజి తరువాయి

మెట్రో రైలు ఛార్జీలు పెంచుతున్నట్లు హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ గురువారం ప్రకటించింది. ఇకపై మెట్రో రైలు టికెట్ ధర కనిష్ఠంగా రూ.12 కాగా.. గరిష్ఠంగా రూ.75గా పెరగనుంది. ప్రస్తుతం మెట్రో రైలులో టికెట్ కనిష్ఠ ధర రూ. 10.. గరిష్ఠంగా రూ.60గా ఉంది. ఈ పెంచిన ధరలు మే 17వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సులువుగా ప్రయాణికులను ఈ మెట్రో రైలు గమ్యస్థానాలకు చేరుస్తుంది. అటు ఎల్ బీ నగర్ నుంచి ఇటు మియాపూర్ వరకు.. అలాగే ఇటు నాగోలు నుంచి అటు రాయదుర్గం వరకు ప్రయాణించే ఈ మెట్రో రైలు నగరవాసులను అతి కొద్ది కాలంలోనే ఆకట్టుకుంది. ప్రతి రోజు ఈ రైళ్లలో లక్షలాది మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. నగరంలో భారీ వర్షం పడినప్పుడు.. ప్రయాణికులు ఈ మెట్రో రైళ్లను ఆశ్రయిస్తున్న సంగతి తెలిసిందే. అలాగే విశ్వ నగరం వేదికగా క్రికెట్ మ్యాచ్‌లు జరిగినప్పుడు.. మెట్రో ప్రత్యేక సర్వీసులను సైతం నడుపుతోంది. అయితే మెట్రో నష్టాల్లో నడుస్తున్న నేపథ్యంలో ఛార్జీల పెంపు ప్రతిపాదన గతంలోనే వచ్చింది.



దీనిపై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో నాడు ఛార్జీల పెంపు ప్రతిపాదనపై మెట్రో రైలు సంస్థ వెనకడుగు వేసింది. కానీ మెట్రో రైలు సేవల కారణంగా.. హైదరాబాద్ మెట్రో రైలు సంస్థకు భారీ నష్టం వాటిల్లుతోంది. దీంతో ఛార్జీల పెంపు అనివార్యమైందని తెలుస్తోంది. ఈ అంశంపై ఇప్పటికే రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మరోవైపు హైదరాబాద్ మెట్రో రైలు భారీ నష్టాలతో నడుస్తుందని ఇప్పటికే ఎల్ అండ్ టీ సంస్థ ప్రకటించింది. ఈ నేపథ్యంలో మెట్రో ఛార్జీలు పెంపు అనివార్యమని స్పష్టం చేసింది. దీంతో మే 10వ తేదీ తర్వాత మెట్రో ఛార్జీలు పెంచుతామని ఇప్పటికే స్పష్టం చేసింది. అందులోభాగంగా మే 17వ తేదీ నుంచి ఈ ఛార్జీల పెంపు వర్తిస్తుందని ఆ సంస్థ వెల్లడించింది. ఇంకోవైపు.. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను వరుసగా అమలు చేస్తుంది. అందులో భాగంగా మహిళలు ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించిన మహాలక్ష్మీ పథకాన్ని ప్రారంభించింది. దీంతో మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు మొగ్గు చూపుతున్నారు. ఈ నేపథ్యంలో మెట్రో రైలు నష్టాల బాటలో నడిచేందుకు ఇది ఒక కారణమని ఎల్ అండ్ టీ సంస్థ ఇప్పటికే అభిప్రాయపడిన సంగతి తెలిసిందే.

# వీరయ్యచౌదరి కుటుంబాన్ని పరామర్శించిన లోకేశ్

మొదటి పేజి తరువాయి

మంత్రి నారా లోకేశ్? పరామర్శించారు. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలులోని వీరయ్య చౌదరి నివాసానికి వెళ్లిన మంత్రి లోకేశ్? ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వీరయ్య సతీమణి సుచిత్ర, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వీరయ్యతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేసుకున్నారు. యువగళం పాదయాత్ర సమయంలో తనతో పాటు అడుగులు వేశారని, పార్టీ పటిష్టత కోసం కృషిచేసిన వీరయ్య చౌదరి దారుణహత్య బాధాకరమని మంత్రి అన్నారు. హత్య నిందితులను కఠినంగా శిక్షిస్తామని వీరయ్య కుటుంబానికి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు బీఎన్ విజయకుమార్, దామచర్ల జనార్ధన్, ఉగ్ర నరసింహ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఈ కేసులో 9 మంది నిందితులను అరెస్ట్: టీడీపీ నేత, మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి హత్య కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. గ్రామంలో ఆధిపత్య పోరే ఈ హత్యకు ప్రధాన కారణమని తేల్చారు. ఈ కేసులో 9 మంది నిందితులను అరెస్ట్ చేశారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. దీనికి సంబంధించిన వివరాలను ప్రకాశం జిల్లా ఎస్పీ ఆర్.దామోదర్ మీడియాకు వెల్లడించారు. నాగలుప్పలపాడు మండలం అమ్మనబ్రోలుకు చెందిన టీడీపీ నేత వీరయ్య చౌదరి రాజకీయంగా, ఆర్థికంగా రోజురోజుకు ఎదగడం చూసి అదే గ్రామానికి చెందిన వేరే వర్గం సహించలేకపోయింది. మరోవైపు తాము చేసే కార్యకలాపాలకు ఆయన అడ్డుతగులుతున్నాడని వారు రగిలిపోయారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారి ఆళ్ల సాంబయ్య అలియాస్ సిద్ధాంతికి వీరయ్య చౌదరికి రాజకీయ కక్షలతో పాటు ఇసుక వ్యవహారంలోనూ విభేదాలున్నాయి.



# సంపాదకీయం

## అందాల పోటీలు అనేక సవాళ్లు

హైదరాబాద్‌లో జరుగుతున్న మిస్ వరల్డ్ పోటీలు, అధికారుల్లో అత్యుత్సాహాన్నీ, ఆలోచనాపరుల్లో కొంత కలవరాన్ని కలిగిస్తున్నాయి. ఈ పోటీలకు పెద్ద ఖర్చు పెట్టడం లేదనీ, పైగా దీని ద్వారా తెలంగాణాలో టూరిజం పెరుగుతుందని ప్రభుత్వం అంటోంది. డబ్బు తక్కువైన రాష్ట్ర ప్రభుత్వాలు విదేశీ పెట్టుబడులని ఆహ్వానించటానికి పడే తంటాల్లో ఇది ఒకటని అర్థం చేసుకుందాం అనుకున్నా, అంతకుమించి గత ప్రభుత్వం చేయలేనిది తామేదో కొత్తది చేసి, తామెంత గొప్ప వాళ్ళమో నిరూపించుకోవాలన్న కోరికే ఇక్కడ ఎక్కువ కనిపిస్తోంది. మిస్ వరల్డ్ నిర్వాహకులు దీనివల్ల ఆడవాళ్ళలో 'స్ఫూర్తి' పెరుగుతుందని ప్రకటించారు. కానీ, ఈ కార్యక్రమం ప్రధానంగా మగవాళ్ళలోనే ఎక్కువ స్ఫూర్తిని నింపుతోందని మీడియా రిపోర్టులు చూస్తే తెలుస్తుంది. దక్షిణాది రాష్ట్రాల్లో మానవ అభివృద్ధి సూచికలో, ముఖ్యంగా చదువు, ఆరోగ్యంలో వెనకబడి, అన్ని రకాల హింసనీ ఎక్కువగా ఎదుర్కొంటున్న సాధారణ తెలంగాణ మహిళలకి, రాజకీయాలు, ఉద్యోగాలు, పరిశ్రమల్లో వాటా లేనట్లే ఈ ప్రపంచ సుందరి పోటీలని టీవీలలో చూడటం తప్ప ఏమీ దొరకదు. వాళ్ళకేమీ సౌందర్య పిపాస తక్కువ లేదు. ఉన్నంతలో మంచిగా తయారవుతారు. చీరల రంగులు, జాకెట్ల డిజైన్లు, మ్యాచింగ్ నగల విషయంలో అన్ని సమూహాల స్త్రీలకీ, తమ స్థోమతని బట్టి కావాల్సినంత ఆసక్తి ఉంది. అదే లేకుంటే ఇన్ని రకాల దుకాణాలు, ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్లు, గల్లీ చివర మగ్గం వర్క్ షాపులు పెరిగేవి కావు. ఈ గల్లీ ఫ్యాషన్ ప్రపంచంలో భర్తలు, మగవాళ్ళ కంటే, తోటి ఆడవాళ్ళ ప్రశంసలే ప్రధానం. తెలుగు సినిమాలు ఆడవాళ్లకి ఉండాల్సిన ప్రధాన గుణం అందం అనీ, వాళ్ళు కేవలం మగవాళ్ళ కోసమే అందంగా తయారవుతారనీ దశాబ్దాలుగా అందర్నీ నమ్మించటానికి ప్రయత్నిస్తున్నాయి. 20వ శతాబ్దం మధ్యలో చదువులు, ఉద్యోగాల కోసం పరదా నుంచి బయటకొచ్చిన అభిపత్య కుల స్త్రీలకి ఆధునిక సంస్కృతి తొడిగిన కొత్త పరదాల్లో ఒకటే అందం. చీర, దాన్నుండే కనీ కనిపించకుండా అతి సన్నటి నడుము, పెద్ద జడ, బొట్టు ఉండే స్త్రీ శరీర రూపాన్ని తెలుగు సౌందర్యానికి ప్రతీకగా చేసిన బాపు బొమ్మ కొన్ని తరాల ఊహల్ని నిర్దేశించింది. ఓల్గా రాజకీయ కథలు, స్త్రీవాద కవిత్వం స్త్రీల జీవితాలని ఇటువంటి ఊహలు ఎంత బలంగా నియంత్రిస్తాయో వివరంగా విశ్లేషించినప్పటికీ, వాటి ప్రభావం చదువుకుని ఆలోచించే ప్రజలకే పరిమితమైంది. తెలుగు సినిమాల్లో హీరోయిన్ల పాత్రలు, కొద్ది మినహాయింపులతో, స్త్రీలు = అందం అనే మూసలోనే బందీగా ఉండిపోయాయి. హీరోయిన్ల శరీర కొలతల గురించి బహిరంగంగా మాట్లాడటం, 'మిల్కీ బ్యూటీ', 'అందాలు ఆరబోయటం', 'నడిచొచ్చిన అందం' అంటూ వర్ణించటం ఇప్పటికీ తెలుగు సినిమా పరిశ్రమ రోజువారీ పదజాలంతో భాగం.ఇలా ఆడవాళ్ళని అందమైన శరీరాలుగా మాత్రమే చూసే భావన 1990లో జరిగిన ప్రపంచీకరణ తర్వాత వస్తు ప్రధాన సంస్కృతిలో బాగా ఊపందుకుంది. 1990 లలోనే సుస్మితా సేన్, ఐశ్వర్యరాయ్ ప్రపంచ సుందరీమణులు అయ్యారు. గత ఇరవయ్యేళ్ళల్లో వస్తువుల ఉత్పత్తితో పాటు వాటిని అమ్ముకోవటానికి స్త్రీల అందం ఒక ప్రధాన వనరుగా మారింది. ఈ సంస్కృతిలో అందమనే భావన కూడా రూపాంతరం చెందింది. అప్పటి వరకూ పుట్టుకతో వచ్చిన శరీర సౌందర్యం కొంతమంది ఆడవాళ్ళకి పెళ్లి కోసం పనికొచ్చేది. అందాన్ని ఆడవాళ్ళందరికీ తప్పకుండా ఉండాల్సిన గుణాల్లో ఒకటిగా మార్చింది మార్కెట్. అందానికి ఒక కొత్త మూసని తయారు చేసింది. శరీరంపై ఒక్క వెంట్రుక లేకుండా, గీసిన కనుబొమలు, నల్లటి జుట్టు, సన్న ముక్కు, తెల్లటి చర్మం, ఎర్రని పెదవులు కలిగి ఉండటం దీనిలో భాగం. అత్యధిక శాతం భారతీయ స్త్రీలు దీనిలో ఇమడరు. చక్కగా కనిపించాలనే వారి సహజమైన కోరికని మార్కెట్ సంస్కృతి వాళ్ళ బలహీనతగా రూపుదిద్దింది. మా ఉత్పత్తులు వాడితే మీరు అందంగా తయారవుతారు అంటూ ఊదరగొట్టింది. అంతే కాదు, అందంగా ఉంటేనే సంతోషం, ఉద్యోగం, కెరీర్ అన్నీ సాధ్యమవుతాయనే సరికొత్త సక్సెస్ నమూనాని సమాజంలో ప్రవేశపెట్టింది. ఈ క్రమంలో అందాల పోటీలు ప్రపంచ స్థాయి నుండి సాధారణ కాలేజీ ఫెస్టివల్‌లో భాగంగా మారితేజీ చర్చ సౌందర్య ఉత్పత్తులు, మేకప్ సామాగ్రి అనేకమంది విద్యార్థులు, ఉద్యోగినుల నెలవారీ సామాన్లలో భాగమయ్యాయి. తెల్ల జుట్టు ఉండే ఆడవాళ్ళు సినిమాలు, సీరియళ్లలోనే కాదు, నిజ జీవితంలో కూడా కనిపించటం మానేశారు. మార్కెట్ సంస్కృతిని తీవ్రంగా విమర్శించే వాళ్ళు కూడా దీని నుంచి బయట పడలేనంత లోతుగా ఈ సౌందర్య భావజాల ప్రభావం వ్యాపించింది. ఈ నిర్దేశిత సౌందర్య నమూనా నుండి పక్కకి జరిగితే చాలు, దాన్నొక జీవిత వైఫల్యంగా చూడటం మొదలైంది. అయితే, సౌందర్య భావజాలం కేవలం శరీరం బయట ఆగిపోదు, లోపలికి ఇంకుతుంది. అది ఆడవాళ్ల అంతరంగిక చూపులో భాగంగా మారి, వాళ్ళు తమని తాము అంచనా వేసుకునే తీరునీ, ఆత్మవిశ్వాసాన్నీ ప్రభావితం చేస్తుంది. ఈ ప్రభావం టీనేజ్ అమ్మాయిలు, యువతులలో తీవ్రంగా కనిపిస్తుంది. ఈ సౌందర్య మూసల్లో ఇమడటానికి అమ్మాయిలు తిండి మానెయ్యటంతో వారిలో అనేక శారీరక రుగ్మతలు పెరుగుతున్నాయి. ఇంటర్నెట్ పుణ్యమాని నగరాలకి పరిమితమైన ఈ రుగ్మతలు అన్ని చోట్లకీ పాకాయి. ముప్పై ఏళ్ల ప్రపంచీకరణ తర్వాత, బ్యూటీ పార్లర్లు ప్రతి గల్లీలో పుట్టుకొచ్చి, అనేకమంది యువతుల జీవితాల్లో సౌందర్య ఉత్పత్తులు భాగమైపోయి, అందం పరిశ్రమగా మారిపోయిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం ఈ పోటీలని నిర్వహించి కొత్తగా ఏం సాధించాలని అనుకుంటోంది? దీనితో పాటు ఒక సమాజంగా మనం ఇప్పుడు వేరే ప్రశ్నలు కూడా అడగాలి. ఫ్యాషన్ పరిశ్రమలోకి వెళ్లే ఆడవాళ్ళని మినహాయిస్తే, ఈ అందం నమూనాలలో ఇమడలేని

# శాంతిదూత' ట్రంప్!



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అంత సులభంగా అర్థం కారని ఆయన గల్ఫ్ దేశాల పర్యటన తీరుతెన్నులు చూస్తే తెలుస్తుంది. తాను అధికారంలోకొస్తే పశ్చిమాసియాలో సాగుతున్న 'అంతూ దరీ లేని యుద్ధాలకు' ముగింపు పలుకుతానని అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో ఆయన తరచు అనే వారు. ప్రస్తుతం కొనసాగుతున్న నాలుగు రోజుల గల్ఫ్ పర్యటనలో ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు గమనిస్తే ఆ వాగ్దానాన్ని ఆయన నెరవేర్చదల్చుకున్నట్టు కనబడుతోంది. తన రెండో దశ పాలనలో ట్రంప్ మొదలెట్టిన తొలి విస్తృత విదేశీ పర్యటన ఇది. ఈ ప్రాంతంలోనే ఉన్న ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లకపోవటం ఆయన తాజా వైఖరికి సంకేతం. ఇది ఎన్నాళ్లుంటుందన్నది తెలియక పోయినా చేస్తున్న ప్రకటనలైతే భిన్నంగా ఉన్నాయి. ఇరాన్‌తో అమెరికా 46 ఏళ్లుగా సాగిస్తున్న 'అప్రకటిత యుద్ధం' ఇక కొనసాగనీయరాదన్న అభిప్రాయం ఉందని మంగళవారం సౌదీ అరేబియాలోని రియాద్‌లో ఆయన ప్రకటించారు. బుధవారం సిరియా అధ్యక్షుడు అహ్మద్ అల్%-% షారాతో భేటీ అయ్యారు. ఇజ్రాయెల్‌తో మంచి సంబంధాలు నెలకొల్పుకోవాలని సలహా ఇచ్చారు. అల్%-%షారాకు గతంలో అల్ కాయిదాతో, ఐఎస్‌తో సంబంధాలుండేవి. ఈ భేటీకి ముందే గల్ఫ్ సహకార మండలి(జీసీసీ) సదస్సులో సిరియాపై ఆంక్షలు ఎత్తేస్తున్నట్టు తెలియజేశారు. ఈ నిర్ణయాలపై ఇజ్రాయెల్ అలిగినా, మరొకరు అభ్యంతర పెట్టినా ఆయన ఖాతరు చేయదల్చుకున్నట్టు లేరు. గత నెలలో ట్రంప్‌ను కలిసి సిరియాపై ఆంక్షలు కొనసాగించాలని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ వేడుకున్నారు. ఇరాన్ విషయంలో అయితే చాలా చెప్పివుంటారు. సిరియాపై ఆంక్షలు ఎత్తేయటం, ఇరాన్‌తో చెలిమికి సిద్ధపడటం నెతన్యాహూకు ససేమిరా ఇష్టం లేదు. కానీ లీకుల ద్వారా తప్ప నేరుగా తన అసమ్మతిని ఇంతవరకూ తెలియజేయలేదు. ఆ మధ్య ట్రంప్ ఇందుకు భిన్నంగా మాట్లాడారు. అణు ఒప్పందాన్ని అంగీకరించి, శాంతికి సిద్ధపడకపోతే ఇరాన్ భారీ స్థాయి ఒత్తిడులు ఎదుర్కొనక తప్పదని హెచ్చరించారు. కానీ ట్రంప్ తాజా ధోరణి అందుకు భిన్నంగా ఉంది. ఇరాన్‌తో చెలిమి గురించి ఆయన ఏదో మాటవరసకు అనలేదు. 'ప్రస్తుతం అమెరికాకు అత్యంత సన్నిహిత దేశాలు కొన్ని తరాల కిందట మాపై శత్రుత్వంతో చెలరేగినవే' అని గుర్తుచేశారు. సిరియా, ఇరాన్‌ల విషయంలో తన వైఖరి మారటానికి సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ కారణమని ఆయన జీసీసీ వేదికపైనే ప్రకటించారు కూడా. యెమెన్‌లోని హౌతీ తిరుగుబాటుదార్లు ఇజ్రాయెల్‌పై విరుచుకుపడుతూనే ఉన్నా ఈనెల 5న వారితో అవగాహనకొచ్చారు. స్నేహంలోనైనా, శత్రుత్వంలోనైనా ట్రంప్ తీరే వేరని ఆయన నిర్ణయాలు తెలియజేస్తున్నాయి. మూడేళ్లనాడు అప్పటి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సౌదీ వచ్చినప్పుడు దేశంలో మానవహక్కులు అడుగంటుతున్న వైనంపై సౌదీ యువరాజును నేరుగా ప్రశ్నించారు. 2018లో జర్నలిస్టు జమాల్ ఖషోగ్గి ప్రాణం తీయించడాన్ని ప్రస్తావించారు. ఈ మాదిరి హత్యలు తమకు సమ్మతంకావని చెప్పారు. అందుకే కావొచ్చు... ఇప్పుడు ట్రంప్‌కు ఎదురైన స్వాగతసత్కారాల వంటివి బైడెన్‌కు లభించలేదు. సౌదీ గడ్డపై గతకాలపు అమెరికా అధ్యక్షుల్ని నిశితంగా విమర్శించటానికి ట్రంప్ వెన కాడలేదు. అమెరికన్ సమాజం గురించి కాస్తయినా తెలియనివారు ఎంతో జటిలమైన గల్ఫ్ సమా జాల్లో జోక్యం చేసుకోవటానికి ఎగబడ్డారని వ్యాఖ్యానించటం చిన్న విషయం కాదు. పశ్చిమాసియా దేశాలతో ఎన్ని వేల కోట్ల డాలర్ల ఒప్పందాలు కుదుర్చుకోగలమన్నదే ఆయన ఆరాటంగా కనబడు తోంది. దానికి తగ్గట్టే మంగళవారం సౌదీతో 14,200 కోట్ల డాలర్ల మేర ఆయుధ ఒప్పందంపై సంతకాలయ్యాయి. ఇదిగాక అమెరికాలో 60,000 కోట్ల డాలర్ల పెట్టుబడులు పెట్టబోతున్నట్టు యువరాజు ప్రకటించారు. ట్రంప్ దీంతో సంతృప్తిపడలేదు. దీన్ని లక్ష కోట్ల డాలర్లకు పెంచాలని ఆ వేదికపైనుంచే కోరారు. సౌదీతో అమెరికాకు ఎప్పుడూ మంచి స్నేహసంబంధాలేవున్నా ఈ స్థాయి ఒప్పందాలెప్పుడూ లేవు. ఒక పరిశోధక సంస్థ నివేదిక ప్రకారం 2010%-%20 మధ్య అమెరికాకు సౌదీతో 10,000 కోట్ల డాలర్ల విలువైన ఆయుధ ఒప్పందాలు మాత్రమే కుదిరాయి. స్నేహం పేరుతో అమెరికాను దోచుకుంటున్నారని నాటో భాగస్వామ్య దేశాలైన పాశ్చాత్య మిత్రులపై తరచూ విరుచుకుపడే ట్రంప్...పశ్చిమాసియా దేశాలకు ఏ కష్టమొచ్చినా అమెరికా దృఢంగా నిలబడుతుందని హామీ ఇవ్వటం గమనార్హం. ఇంధన అవసరాల్లోనూ, రక్షణరంగంలోనూ పనికొచ్చే అత్యంత విలువైన లిథియం, కోబాల్ట్‌లతోపాటు థోరియం వంటి రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ అన్వేషించి అమెరికా చేర్చటానికి సౌదీ%-%అమెరికా ఖనిజ సంస్థల మధ్య ఈ పర్యటనలో 900 కోట్ల డాలర్ల ఒప్పందం కుదరటంతో ట్రంప్ సంతోషానికి పట్టపగ్గాల్లేవు. అందువల్లే పశ్చిమాసియాకు శక్తి మంతమైన సెమీ కండక్టర్ చిప్స్, ఏఐ డేటా సెంటర్లకు పనికొచ్చే కీలక విడిభాగాల ఎగుమతులకు ఆయన పచ్చజెండా ఊపారు. ఇది సంప్రదాయ అమెరికా విదేశాంగ విధానానికి భిన్నం. ఈ పర్యటనలో ట్రంప్ స్వకార్యమూ నెరవేర్చుకుంటున్నారన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. దేశ ప్రయోజనాలకూ, అధ్యక్షుడిగా ఆయన నిర్ణయాలకూ చుక్కెదురన్నది విమర్శకుల వాదన. ట్రంప్ సొంత సంస్థకు సారథ్యం వహిస్తున్న ఆయన కుమారులు గత కొన్నివారాలుగా గల్ఫ్‌లో తిష్ఠ వేసి తమ సంస్థ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారనీ, కుదిరిన ఒప్పందాలన్నీ వారికి మేలు కలిగించేవేననీ అంటున్నారు. ఏది ఏమైనా ట్రంప్ వైఖరి మళ్లీ మారేలోగా పశ్చిమాసియా చక్కబడితే ప్రపంచానికి అంతకన్నా కావాల్సిందేమీ లేదు.

# పీవోకే లేని సిందూరం అసంపూర్ణం




ఆపరేషన్ సిందూర్ తొలి అంకం ముగిసింది. పాకిస్థాన్‌ను భారతసైన్యం కోలుకోలేని విధంగా దెబ్బతీసి, ప్రపంచానికి తన శక్తి ఏమిటో చాటిచెప్పింది. పహల్గాం పరిణామాలు ఇంత దారుణంగా ఉంటాయని పాక్ రాజకీయ ప్రభుత్వం ఊహించలేకపోయింది. తినడానికి తిండే లేని ఆ దేశం యుద్ధానికి తయారుగా లేదు. అయితే, అక్కడ ప్రభుత్వం నామమాత్రమే. అంతా సైన్యం, ఐఎస్ఐ చేతుల్లోనే ఉంటుంది. దానికి నిదర్శనం కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన తర్వాత అదే రాత్రి మళ్లీ భారత్‌పై డ్రోన్ దాడులు జరగడం. పాక్ సైన్యాధ్యక్షుడు ఆసిఫ్ మునీర్‌కు విరమణ ఒప్పందం రుచించలేదనడానికి ఆ దాడులే రుజువు. ఆపరేషన్ సిందూర్ సాధించిన విజయమంతా భారత సాయుధ దళాలకే చెందుతుంది. వారు వీర విక్రమ పరాక్రమాలతో పాకిస్థాన్‌కు ముచ్చెమటలు పట్టించారు. ఈ దశలో భారత ప్రభుత్వం సంపూర్ణ విజయానికి ఓ అడుగు దూరంలో వెనకడుగు వేయడం సమస్త భారతావనిని నివ్వెరపరిచింది. అంతర్జాతీయ 'ఒత్తిళ్ల'తో తనకు కావాల్సిందేమిటో స్పష్టం చేయకుండానే వెనుదిరిగింది. ఆశ్చర్యకర విషయమేమిటంటే, కాల్పుల విరమణను అమెరికా అధ్యక్షుడు ప్రకటించడం. కారణమేదైనా, ఇది పరాయి దేశపు అనవసర జోక్యం. ఉగ్రదేశానికి ఐఎంఎఫ్ సాయం అందకుండా చేయగలిగేంత అధికారం ఉన్నా ఆ పనిచేయని అమెరికా.. భారత్‌ను మాత్రం కాల్పుల విరమణకు ఒప్పించగలిగింది. అమెరికాకు అధ్యక్షుడు ఎవరైనా, వారి లాభమే వారికి ముఖ్యం. అణుబాంబులు వాడకుండా తాను ఉపఖండాన్ని కాపాడానని అమెరికా 'వ్యాపారవేత్త' డొనాల్డ్ ట్రంప్‌కు పిచ్చిమాటలు మాట్లాడే అవకాశం భారతే ఇచ్చింది. ఇక మరో తప్పిదం. పాకిస్థాన్ మనకు భయపడి లొంగిపోయిందని ముందుగా ఒప్పందాన్ని ప్రకటించాం. పాకిస్థాన్ ఎక్కడా వెనక్కి తగ్గినట్టు మాట్లాడలేదు. పాక్ ప్రధాని మాత్రం విజయం తమదేనని, భారత్‌కు తీవ్ర నష్టం కలుగజేశామని తమ పార్లమెంట్‌లో ప్రకటించుకున్నాడు. ఇక్కడ ఎవరి చేయి పైన? ఎవరి చేయి కింద? అని కాదు. ఒక్కటి మాత్రం నిజం. నిశ్చయంగా భారత ప్రభుత్వ ఈ నిర్ణయం ప్రజలకు నచ్చలేదనేది నిర్వివాదాంశం. ఇక మీదట 'ఒక్క గుండు హద్దు దాటినా, అది యుద్ధంగా పరిగణిస్తామ'ని ప్రకటించి ఎంతగా సముదాయింపజూసినా, లక్ష్యం నెరవేరనప్పుడు ఎవరూ సంతృప్తి చెందరు. భారత అమాయకపు ఆడబిడ్డల సిందూరాన్ని తుడిచేసిన ఉగ్రవాదులను పెంచిపోషిస్తూ, చనిపోయిన ఉగ్రవాదులకు పాక్ అధికార లాంఛనాలతో అంత్యక్రియలు చేస్తున్న వైనాలు చూసిన భారత ప్రజలు కేంద్ర ప్రభుత్వ ఉత్తుత్తి బెదిరింపు మాటలతో సంతృప్తి చెందరు. పాకిస్థాన్ పీచమణిచే వేదికను, దశాబ్దాలుగా రగులుతున్న రావణకాష్ఠాన్నీ ఆర్పే సువర్ణావకాశాన్ని చేజార్చుకున్న భారత్, కాల్పుల విరమణకు ఒప్పుకొని షరతులు విధించే అవకాశాన్నీ కోల్పోయింది. ప్రస్తుతానికి కొంతకాలం అంతా స్తబ్ధుగా ఉంటుంది. ఈలోపు ఐఎంఎఫ్ ఇచ్చిన డబ్బులతో భారత్ కూలగొట్టిన భవంతులను, ఫ్యాక్టరీలను పునర్నిర్మించుకొని మళ్లీ ఒక పుల్వామానో, ఉరినో, పహల్గాంనో అమలు చేస్తారు. తీవ్రవాదులంతా తిరిగి ఏకం కావడానికి ఈ దౌత్యపరమైన స్తంభన వారికి ఎంతగానో ఉపయోగపడుతుంది. అయితే ఒక్కటి మాత్రం నిజం. మనకు తెలిసినంతవరకూ, తెలియని విషయాలు తెలువకపోయినా పాకిస్థాన్‌కు మాత్రం తీవ్ర నష్టమైతే వాటిల్లింది. కొన్ని విషయాలు బయటికి తెలియకపోవచ్చు కానీ, పాకిస్థాన్ అణుస్థావరం కూడా పాక్షికంగా దెబ్బతిన్నదని, అందులో నుంచి రేడియేషన్ లీకవుతున్నదన్న వార్తలు కూడా అంతర్జాతీయ మీడియాలో వస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో పాక్‌కు అణుబాంబు బయటికి తీయడం తప్ప వేరే మార్గం లేదనే నిఘా సమాచారం దృష్ట్యా అమెరికా జోక్యం చేసుకున్నదని వాటి సారాంశం. ఏదేమైనా ఓ ఇరవైయేండ్ల కిందటి భారత సైన్యం, ఈనాటి సైన్యం సామర్థ్యాలను పోల్చలేం. ఇప్పుడు అత్యంత శక్తిమంతమైన ఆయుధాలతో భారత త్రివిధ దళాలు దుర్భేద్యంగా మారిపోయాయి. దాన్ని ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రపంచదేశాలు కండ్లారా చూశాయి. విచిత్రంగా అమెరికా ఆయుధాలు వాడని ఈ యుద్ధం ట్రంప్ లాంటి వ్యాపారవేత్తకు కంటగింపుగా మారిందనేది కూడా సత్యమే. ఉగ్రవాదులు కర్మాగారాలు నెలకొల్పింది 'మన' భూభాగమైన ఆక్రమిత కశ్మీర్‌లో. అది పూర్తిగా మనలో విలీనమైతేనే మన లక్ష్యం సిద్ధించినట్టు. ఉగ్రవాద నాయకులు హఫీజ్ సయీద్, మసూద్ అజర్, మాఫియా డాన్ దావూద్ ఇబ్రహీం తదితరులను అప్పగిస్తేనే పహల్గాం బాధితులకు ఊరట. ఈ రెండూ లేకుండా ఆపరేషన్ సిందూర్ అసంపూర్ణమే. 1972లో జర్మనీలోని మ్యూనిక్‌లో వేసవి ఒలింపిక్స్ సందర్భంగా 11 మంది ఇజ్రాయెల్ క్రీడాకారులను యూదులనే మత ప్రాతిపదికన పాలస్తీనా తీవ్రవాదులు దారుణంగా ఊచకోత కోశారు. దీనికి తీవ్రంగా స్పందించిన నాటి ఇజ్రాయెల్ ప్రధాని గోల్డా మెయిర్ ఆ దాడికి పాల్పడిన ఉగ్రవాదులను ప్రపంచంలో ఏ మూల దాక్కున్నా వదలిపెట్టబోమని ప్రతిజ్ఞ చేశారు. ఆ బాధ్యత చేపట్టిన మొసాద్, విదేశాలకు పారిపోయి, వేష భాషలను, గుర్తింపును మార్చుకున్న ఆ తీవ్రవాదులను వెంటాడి, వేటాడుతూ, చివరి తీవ్రవాదిని 1979లో చంపేసింది. ఇజ్రాయెల్ స్వయంగా ప్రకటించేవరకు వాళ్లను ఎవరు చంపారో, ఎందుకు చంపారో ఎవరికీ తెలియదు. ఈ ఆపరేషన్‌కు పట్టిన సమయం దాదాపు ఏడేండ్లు. వాస్తవానికి ఇదే పద్ధతిని ఇప్పుడు భారత్ అవలంబించాల్సి ఉన్నది. భారత గడ్డపై ఇప్పటివరకు జరిగిన అన్నిరకాల ఉగ్రదాడులకు మూలకారకులైన వారిని ఎక్కడున్నా ఇదేరీతిన మట్టుపెడితేనే తీవ్రవాదాన్ని నిర్మూలించగలం. ప్రభుత్వాలు మారినా, కాలం మారినా.. స్థిరంగా ఆపరేషన్‌ను కొనసాగించడం, అందుకు కావాల్సిన స్వయం ప్రతిపత్తి 'రా'కు ఇవ్వడం జరగాలి. భారతదేశం కూడా అంతర్జాతీయంగా, దౌత్యపరంగా ఒత్తిడి తెచ్చి, పాకిస్థాన్ ఉగ్రవాదులను అప్పగించే చర్యలను ఉధృతం చేస్తూనే ఉండాలి. పరిస్థితులు ఎటునుంచి ఎటుమారినా, ఆక్రమిత కశ్మీర్ మన పరం కానంతవరకు ఉగ్రవాదాన్ని అదుపు చేయడం అసాధ్యం. పాకిస్థాన్‌ను ముక్కలు చేస్తామన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎల్లకాలం ప్రజలను ఏమార్చలేదు. పీవోకేను తీసుకురాలేకపోతే అది బీజేపీకి ఆత్మహత్యాసదృశమే అవుతుంది. దానికి భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుంది.

# చిన్న నగరాల్లో స్మార్ట్‌ఫోన్స్ హవా!

**మెట్రోలు, బడా నగరాల్లో డిమాండ్ మందగమనం**

**కంపెనీలకు రూరల్ సేల్స్ దన్ను**

**చౌక, ప్రీమియం 5జీ ఫోన్లకూ మంచి గిరాకీ...**




మెట్రోలు, బడా నగరాల వంటి అర్బన్ మార్కెట్లో స్మార్ట్‌ఫోన్ అమ్మకాలు పతాక స్థాయికి చేరుకోవడంతో డిమాండ్ మందకొడిగా మారింది. అయితే, హ్యాండ్‌సెట్ తయారీ సంస్థలకు ద్వితీయ శ్రేణి నగరాలు, గ్రామీణ ప్రాంతాలు ఇప్పుడు ఈ లోటును భర్తీ చేస్తున్నాయి. చౌక ఫోన్లే కాదు.. ప్రీమియం 5జీ ఫోన్ల కొనుగోళ్లకూ కస్టమర్లు తగ్గేదేలే అంటున్నారు. పెద్ద నగరాలను మించి విక్రయాలు నమోదవుతుండటంతో సేల్స్ పెంచుకోవడానికి కంపెనీలు రూరల్ రూట్ ఎంచుకుంటున్నాయి. అంతేకాదు, ఫైనాన్సింగ్ ఆప్షన్ల దన్నుతో సెకండ్ హ్యాండ్ 4జీ ఫోన్లు కూడా హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. ఒకప్పుడు కీప్యాడ్ ఫీచర్ ఫోన్స్ వాడకానికి బాగా అలవాటు పడ్డ గ్రామీణ, చిన్న పట్టణాల ప్రజలు 'స్మార్ట్'గా అప్‌గ్రేడ్ అవుతున్నారు. దీంతో చిన్న నగరాలు, పట్టణాలతో పాటు పల్లెల్లోనూ స్మార్ట్‌ఫోన్లకు డిమాండ్ దూసుకెళ్తోంది. పెద్ద నగరాల్లో స్తబ్దుగా మారిన సేల్స్‌ను కంపెనీలు అక్కడ పూడ్చుకుంటున్నాయి. దీంతో మొత్తంమీద స్మార్ట్‌ఫోన్ అమ్మకాలు పడిపోకుండా, వృద్ధి సిగ్నల్స్‌కు వీలవుతోందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. '4జీతో పాటు 5జీ మోడల్స్ కూడా అందుబాటు ధరల్లో లభ్యమవుతుండటంతో ద్వితీయ శ్రేణి నగరాల్లో ఈ ఏడాది అమ్మకాల వృద్ధి భారీగా నమోదుకానుందని టెక్‌ఆర్క్ అడ్వయిజర్ అజయ్ శర్మ చెప్పారు. '2023, 2024 సేల్స్ ట్రెండ్‌ను పరిశీలిస్తే, పెద్ద నగరాలకు మించి టియర్%-%2 నగరాల్లో అమ్మకాలు పుంజుకున్నాయి. ప్రీమియం ఫోన్ల పట్ల ఆసక్తి ఈ నగరాలకూ పాకింది. మరోపక్క, చౌక 5జీ ఫోన్ల దన్నుతో కొన్ని బ్రాండ్‌లు మిగతా కంపెనీల కంటే వేగంగా వృద్ధి చెందుతున్నాయి' అని పేర్కొన్నారు. ఆఫ్‌లైన్ స్టోర్స్ ద్వారా... చిన్న నగరాలు, పట్టణాల్లో కూడా ప్రజల ఆదాయాలు పెరుగుతుండటంతో పాటు డిజిటల్ టెక్నాలజీ పట్ల అవగాహన, రిటైల్ నెట్‌వర్క్‌లను విస్తరిస్తుండటం వల్ల కస్టమర్లు హై%-%ఎండ్ డివైజ్‌లకు ఎక్కువగా మొగ్గుచూపుతున్నారని కౌంటర్‌పాయింట్ రీసెర్చ్ ఎనలిస్ట్ సుభమ్ సింగ్ తెలిపారు. 'ప్రధాన హ్యాండ్‌సెట్ బ్రాండ్‌లన్నీ ఆఫ్‌లైన్ (రిటైల్ స్టోర్స్) ద్వారా చిన్న నగరాల్లోకి చొచ్చుకుపోతున్నాయి. ఇంటర్నేషనల్ డేటా కార్పొరేషన్ (ఐడీసీ) గణాంకాల ప్రకారం 2024లో 15.1 కోట్ల స్మార్ట్‌ఫోన్‌లు అమ్ముడయ్యాయి. 4 శాతం వృద్ధి నమోదైంది. స్టోర్‌లో నేరుగా ఫోన్‌ను చూసి, అనుభూతి చెందే అవకాశం, అలాగే ఈజీ ఫైనాన్సింగ్ ఆప్షన్లతో ఖరీదైన స్మార్ట్‌ఫోన్ కొనుగోళ్లకు వెనకాడటం లేదు' అని సింగ్ వివరించారు. 30 నగరాల్లో నిర్వహించిన మార్కెట్ అధ్యయనం ప్రకారం, బడా నగరాల్లో (టియర్%-%1) వార్షిక అమ్మకాల వృద్ధి సింగిల్ డిజిట్‌కు పరిమితం కాగా, టియర్%-%2, అంతకంటే చిన్న నగరాల్లో రెండంకెల వృద్ధి నమోదవుతున్నట్లు చెప్పారు. ఫీచర్ ఫోన్స్ కస్టమర్లు అప్‌గ్రేడ్ అవుతుండటం, అనువైన రుణ సదుపాయాల వల్ల తృతీయ శ్రేణి (టియర్%-%3) ప్రాంతాల్లో తమ అమ్మకాలు 19%-%20 శాతం పెరిగాయని హ్యాండ్‌సెట్ బ్రాండ్ టెక్నో సీఈఓ అరిజిత్ తలపాత్ర పేర్కొన్నారు.

### అమ్మకాలు ఫ్లాట్.. ఆదాయాలు జూమ్

కోవిడ్ ముందు నాటి స్మార్ట్‌ఫోన్ అమ్మకాల వృద్ధితో పోలిస్తే ప్రస్తుతం దేశంలో సేల్స్ మందగమనం స్పష్టంగా కనబడుతోందని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం ఏటా విక్రయాలు 15 కోట్ల స్థాయికి పరిమితం అవుతున్నాయి. ఈ ఏడాది (2025) అమ్మకాలు ఫ్లాట్‌గా ఉంటాయని అంచనా వేస్తున్నారు. టాప్‌లేపుతున్న వివో, శాంసంగ్, షావోమి, ఒప్పో, రియల్‌మీ వంటి బ్రాండ్‌లకు ఇది ప్రతికూల సిగ్నల్స్ పంపుతోంది. అయితే, 2024లో దేశీ స్మార్ట్‌ఫోన్ పరిశ్రమ మొత్తం ఆదాయం ఆల్‌టైమ్ గరిష్ఠానికి (9% వార్షిక వృద్ధి)

## తిరుపతి నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ ఆరణి శ్రీనివాసులు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సత్యవేడు నియోజకవర్గం జనసేన నాయకులు



వరదయ్యపాలెం (**కదిలించే వార్త) మే 15:** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం జనసేన నాయకులు ఈరోజు పుట్టిన రోజు జరుపుకుంటున్న తిరుపతి నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ ఆరణి శ్రీనివాసులు గారినీ తన నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు మరియు నూతనంగా ఎన్నికైన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హస్త కళా చైర్మన్ డా " పసుపులేటి హరిప్రసాద్ గారిని తన నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలుతెలియజేయడం జరిగింది.అలాగే జనసేన పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇంచార్జి కిరణ్ రాయల్ గారిని కూడా మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా సంయుక్త కార్యదర్శి తడ శ్రీనివాసులు, జనసేన నాయకులు పసుపులేటి విజయ్ కుమార్,బాల రాయల్, రెడ్డి శేఖర్, రూప్ కుమార్, రమేష్, తదితరాలు పాల్గొన్నారు.

## సత్యకుమార్ యాదవ్

# చొరవతో వర్షపు నీరు తొలగింపు.

ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వంలో ప్రజల సంక్షేమమే ప్రాధాన్యం హరీష్ బాబు.

ధర్మవరం పట్టణంలో భారీ వర్షానికి తక్షణ స్పందన రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాలతో వెంటనే చర్యలు



ధర్మవరం (**కదిలించే వార్త) మే 15:** ధర్మవరం పట్టణంలో నిన్న అర్ధరాత్రి సమయంలో కురిసిన అకాల భారీ వర్షం కారణంగా పలు లోతట్టు ప్రాంతాలు మరియు ప్రధాన రహదారులపై వర్షపు నీరు నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తక్షణం మునిసిపల్ అధికారులను మరియు తన కార్యాలయ సిబ్బందిని అప్రమత్తం చేశారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని వారు ఆదేశాలు జారీ చేశారు. మంత్రి గారి ఆదేశాల మేరకు, గురువారం ఉదయం మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ మరియు మునిసిపల్ సిబ్బందితో కలిసి ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు.వెంటనే పారిశుద్ధ కార్మికులతో, ట్రాక్టర్లు, మరియు జెసిబిల సహాయంతో కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, నీటిని పారదోలారు. ఈ సందర్భంగా హరిష్ బాబు మాట్లాడుతూ, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నాయకత్వంలో ప్రజల సంక్షేమమే ప్రాధాన్యంగా కొనసాగుతున్నది. వర్షపు నీటి కారణంగా ఎక్కడా ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాం. మునిసిపల్ సిబ్బంది, పౌరులు సమన్వయంతో సహకరిస్తే ఈ విధమైన సమస్యలను త్వరగా అధిగమించగలం అని తెలిపారు.



## సాయినాధునికి ప్రత్యేక పూజలు

## భక్తులకు అన్నదాన కార్యక్రమం




పులివెందుల (**కదిలించే వార్త) మే 15:** పులివెందుల పట్టణంలోనిపార్నపల్లి రోడ్డు సమీపంలో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ ముక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు . అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ విద్యా మందిరం. విద్యార్థులకు రాముని యొక్క విశిష్టతను తెలియజేశారు.



పులివెందుల(**కదిలించే వార్త) మే 15:** పులివెందులలోని శ్రీ సరస్వతీ విద్యా మందిరం ఇంగ్లీష్ మీడియం పాఠశాల యందు తవాస్మి అనే సంస్థ వారు అయిన శ్రీమాన్ శ్రీరామ చక్రధర్ మరియు శ్రీమతి శారదా దీప్తి , శ్రీమతి జాహ్నవి వీరందరూ కలిసి పిల్లలకు రామాయణం ఆధారంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ క్లాస్ నిర్వహించారు. శ్రీమాన్ శ్రీరామ చక్రధర్ మాట్లాడుతూ జీవనవేదం రామాయణం అంటూ రామాయణంలోని ఒక ఘట్టం ఒక పాత్ర మనకు ఎలాంటి సందేశాన్ని ఇస్తుందో సవివరంగా వివరించారు. విద్యార్థులను ఉద్దేశించి రాముని యొక్క విశిష్టతను తెలియజేయడం జరిగింది. విద్యార్థులు మంచి నడవడిక ద్వారా ఎటువంటి ఫలితాలను పొందగలరో తెలియజేయడం జరిగినది. హనుమంతుడు లంకను దాటడానికి ఎన్ని కష్టాలను అధిరోహించాడో మన జీవితంలో కూడా ఉన్న కష్టాలను అధిరోహించడం ద్వారా మనిషి కూడా గెలుపును సాధించగలరు అని చెప్పడం జరిగింది. విద్యార్థులకు ఇలా ఎన్నో ఉదాహరణలతో ప్రొజెక్టర్ ద్వారా సులభ పద్ధతిలో అర్థమయ్యే రీతిలో వివరించడం జరిగినది .ఈ కార్యక్రమంలో 200 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ డిఇఓ యు.మీనాక్షి మరియు శ్రీ సరస్వతీ విద్యా మందిర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. తవాస్మి సంస్థ వారైనా శ్రీమాన్ శ్రీరామ చక్రధర్ బిట్స్ పిలాని లాంటి యూనివర్సిటీలో చదువుకొని సాఫ్ట్వేర్ జాబ్ చేశాడు. చేతినిండా పని చదువుకు తగ్గ కొలువు ఆయన ఏదో అసంతృప్తి. ఆ అన్వేషణలోని ఆర్జనకన్నా ఆత్మసంతృప్తి ముఖ్యమనుకొని ఉపాధ్యాయ వృత్తి చేపట్టాడు. పది సంవత్సరాల పైగా రీసెర్చ్ చేసి "తవాస్మి" అనే పుస్తకాన్ని సమాజానికి అందించారు .ఈ పుస్తకాన్ని నవంబర్ 2020లో అప్పటి ఉపరాష్ట్రపతి గారు చేతుల మీదుగా శ్రీ వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు .ఆ తర్వాత మనస్వి ,తపస్వి, వైదేహి అనే పుస్తకాలను కూడా మనకు అందించారు .ప్రపంచంలో నలుమూలల ఈ పుస్తకాలు 50,000 పైగా పాఠకులకు చేరి వారు ఆదరాభిమానలను పొందాయి అని శ్రీ సరస్వతీ విద్యా మందిరం పాఠశాల ఇన్చార్జ్ శ్రీమతి బి.సరిత అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వైసీపీ నాయకులు



పులివెందుల (**కదిలించే వార్త) మే 15:** పులివెందుల పట్టణ పరిధిలోని ఎస్ సి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు మండల కన్వీనర్ భాస్కర్ రెడ్డి సోదరుడు కరుణాకర్ రెడ్డి కుమారుడు శివ సాగర్ రెడ్డి పెళ్లి కుమార్తె ధారా రెడ్డి వివాహం కన్నుల పండుగగా జరిగింది, ఈ వివాహ వేడుకలకు ప్రత్యేక ఆహ్వానం మేరకు మునిసిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నప్ప, మాజీ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, వైసీపీ నాయకులు ఇరికిరెడ్డి జగన్ రెడ్డిలు హాజరై నూతన వధూవరులను నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వివాహ బంధం చాలా గొప్పదని తెలుపుతూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వివాహ బంధుమిత్రులు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి కానున్న సందర్భంగా రాష్ట్ర సచివాలయంలో

# సమీక్ష సమావేశం నిర్వహించిన ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.

ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి ప్రధాన ధ్యేయం!

గ్రామీణ ప్రాంతాలకూ ఉత్తమ వైద్య సేవలు అందించడమే లక్ష్యం.

సాంకేతిక పరిజ్ఞానంతో శాఖల సామర్థ్యాన్ని పెంచాలి.

ఉద్యోగులు సేవా దృక్పథంతో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.

ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది - ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్.









అమరావతి, (**కదిలించే వార్త) మే 15:** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి కానున్న సందర్భంగా గురువారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ఆరోగ్య శాఖలో సేవల పురోగతి, భవిష్యత్ ప్రణాళికల పై సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఆరోగ్య మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు అధ్యక్షత వహించారు. ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శులు, ఉన్నతాధికారులు మరియు ఇతర శాఖల సిబ్బంది సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ, గత ఏడాది కాలంలో ప్రభుత్వం, ఆరోగ్య రంగంలో అనేక కీలక మార్పులు తీసుకురాగా, ప్రజలకు సమర్థవంతమైన ఆరోగ్య సేవలందించేందుకు పలు సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలులో ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారించి, వైద్య సదుపాయాలను గ్రామీణ ప్రాంతాల్లోనూ అందుబాటులోకి తేవడంలో ప్రభుత్వం గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. ముందు సాగే దిశగా శాఖల పనితీరును సమీక్షించడం, లోపాలను గుర్తించి పరిష్కార మార్గాలు సిద్ధం చేయడం, ప్రతి ఉద్యోగి తన విధుల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించడం అవసరమని మంత్రి స్పష్టం చేశారు. అలాగే, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి శాఖల సామర్థ్యాన్ని పెంచడం, కొలతకు లోబడి ఉండే లక్ష్యాలను నిర్దేశించడం, ఉత్తమ కార్యకలాపాల ప్రకటన ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మార్గదర్శకాలను రూపొందించాల్సిన అవసరాన్ని ఆయన హితవు పలికారు. ప్రజల ఆరోగ్యం మన ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత. నూతన ఆలోచనలు, ఉత్తమ పద్ధతులను తీసుకురావడం ద్వారా ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు సాధించగలము. ప్రతి ఉద్యోగి ప్రజల పట్ల సేవా దృక్పథంతో పనిచేయాలి, అని మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు పేర్కొన్నారు. ఈ సమావేశం ద్వారా రాష్ట్ర ఆరోగ్య శాఖ మరింత సమర్థవంతమైన కార్యాచరణకు దిశానిర్దేశం చేసినట్లు అధికారులు తెలిపారు. భవిష్యత్‌లో ఆరోగ్య సేవలను మరింత విస్తృతంగా, నాణ్యమైన స్థాయిలో అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# ఎన్ని అర్జీలు ఇచ్చిన చెత్తబుట్టలకే పరిమితం

భూ బకాసురుని పైచర్యలు ఎక్కడ?

పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్న ఆ నాయకుడు ?

పార్టీ ఫిరాయింపు కోసం మంతనాలు?



పులివెందుల (**కదిలించే వార్త) మే 15:** పులివెందుల మండలం ఎర్రబెల్లి గ్రామ పొలం సర్వేనెంబర్1138, 1148 ,లోగల ప్రభుత్వ భూమి 20 ఎకరాలను మాడెం పుష్ప నాథ్ రెడ్డి వైకాపా నాయకుడు ఆక్రమించుకున్నారని అలాగే 1147 లోని మార్తల వెంకట్ లక్ష్మి భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకున్న అని, 1263 సర్వే నెంబర్లు దళితులకు ఇచ్చిన డికెటి పట్టా భూమిని కూడా ఆక్రమించుకున్నారని దళితులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సర్వే నెంబర్లు భూమిని గతంలో మాదిగలకు ఇవ్వడం జరిగిందని వారన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఒక సెంటు పట్ట భూమి అక్కడ లేకపోయినా మొత్తం 30 ఎకరాలు ప్రభుత్వ భూమిని మాడెం పుష్ప నాథ్ రెడ్డి ఆక్రమించుకున్నారన్నారు. ఎన్నోసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన, వారికి తెలిసినా కూడా తెలియనట్టు వ్యవహరిస్తున్నారని వారు అంటున్నారు. పేదలకు భూములు లేకుండా తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించి దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన గన్మెన్ ను అడ్డం పెట్టుకొని మాదిగలను బెదిరిస్తూ భూములను లాక్కున్నారన్నారు. తన మంది మార్బలంతో ప్రభుత్వ భూమిని అంతా ఆక్రమించుకొని పేదలకు లేకుండా చేశారన్నారు. గత వైకాపా ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములను మాదిగలకు ఈ ప్రభుత్వమైనా ఇప్పించాలని, పుష్ప నాథ్ రెడ్డి ఆక్రమించుకున్న భూములపైన ఎంక్వయిరీ చేసి భూములు లేని పేద ప్రజలకు ఇచ్చి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారన్నారు. పేద ప్రజలకు ఇచ్చిన భూములను పెద్దలు భూ బకాసురులుగా మారి తమ రాజకీయ పలుకుబడులను ఉపయోగించి రెవిన్యూ కార్యాలయంలో అంతా చక్రం తిప్పుతూ అధికారులకు లంచాలు ఇస్తూ ఇష్టం వచ్చినట్లు ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటున్నారని వారన్నారు. అధికారులకు తెలిసినా కూడా వారి జోలికి వెళ్లకుండా నిమ్మకు నీరు ఎక్కినట్లు వ్యవహరిస్తున్నారే తప్ప ఎన్ని అర్జీలు పెట్టినా కూడా ప్రయోజనం లేదని అవి చెత్తబుట్టలకే పరిమితమయ్యాయి అని వారు వాపోతున్నారు. ఇప్పుడు వచ్చిన కొత్త అధికారులైన మా సమస్యలను తీరుస్తారో లేదో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది అంటున్నారు. ప్రభుత్వాలు మాత్రం మాదిగలకు ఇచ్చిన భూములను ఆక్రమించుకుంటే చర్యలు తప్పవని చెప్తున్నా కూడా రాజకీయ పలుకుబడి ఉపయోగించి దౌర్జన్యంగా మాదిగల, పేద ప్రజల భూములను ఆక్రమించుకొని కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని వారు అంటున్నారు.

**పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్న ఆ నాయకుడు ?**

**పార్టీ ఫిరాయింపు కోసం మంతనాలు?**

**ముఖ్యమంత్రిని కలుస్తామంటున్న దళితులు**

30 ఎకరాల ప్రభుత్వ భూమిని దళితుల దగ్గర నుండి దౌర్జన్యంగా తీసుకొని వైకాపా నుండి ఆ నాయకుడు టిడిపి పార్టీలోకి చేర్రి భూములు కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తుందని, అలా జరిగితే ఈ భూములపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కలిసి ఇలాంటి వారిని పార్టీలో ఏ విధంగా చేర్చుకుంటారని, దళితుల భూముల ఆక్రమించుకొని కోట్ల రూపాయలు సంపాదించుకునే వారికి తెలుగుదేశం అండగా ఏ విధంగా ఉంటుందని చంద్రబాబు నాయుడుని అడుగుతామన్నారు. చంద్రబాబు నాయుడు పులివెందులకు వచ్చినప్పుడు నల్ల బ్యాడ్జీలు కట్టుకొని నిరసన చేసిన వ్యక్తి ఈ వ్యక్తి అన్నారు. ఇలాంటివారు పార్టీలు ఫిరాయింపులు తప్ప వేరేటి ఉండమని వారు అంటున్నారు. ఇలా పార్టీ ఫిరాయింపులను చేసేవారిని పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి ఒప్పుకోరని వారు అంటున్నారు.

# పులివెందుల మెడికల్ కళాశాల ను వెంటనే ప్రారంభించాలి.

చంద్ర బాబు ప్రభుత్వం మంజూరైన సీట్లు వద్దనడం విడ్డూరం.

డాక్టర్ ఎన్ తులసి రెడ్డి,ధ్రువ కుమార్ రెడ్డి.






పులివెందుల (**కదిలించే వార్త) మే 15:** పులివెందుల ప్రభుత్వ మెడికల్ కళాశాల పూర్తి అయి సంవత్సరం దాటినా ప్రారంభించక పోవడం గర్హనీయం అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి,పులివెందుల అసెంబ్లీ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. పులివెందుల మండలాధ్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు గురువారం పులివెందుల ప్రభుత్వ మెడికల్ కళాశాల ను పరిశీలించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ రు 670 కోట్లు ఖర్చు చేసి పులివెందుల ప్రభుత్వ మెడికల్ కళాశాల ను సర్వాంగ సుందరంగా నిర్మించారన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి నేషనల్ మెడికల్ కమీషన్ 16-8-2024 న 50 యం బి బి ఎస్ సీట్లు మంజూరు చేసింది.మౌలిక సదుపాయాలు లేవని,సిబ్బంది కొరత వుందనీ సాకులు చూపి మంజూరు చేసిన ఎం బి బి ఎస్ . సీట్లను వద్దని చంద్ర బాబు ప్రభుత్వం 10-9-24 న నేషనల్ మెడికల్ కమీషన్ కు లేఖ వ్రాసింది. ఇదిదురదృష్టకరం.కూటమి ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం. అన్ని రాష్ట్రాలు అడిగి ఎం బి బి ఎస్ సీట్లు తెచ్చుకుంటూ వుంటే చంద్ర బాబు ప్రభుత్వం మంజూరైన సీట్లు వద్దనడం విడ్డూరం. చంద్ర బాబు ప్రభుత్వం అసమర్థత కారణంగా ఆంధ్ర ప్రదేశ్ 2024-25 లో 700 ఎం బి బి ఎస్ సీట్లను,2025-26 లో మరో 700 ఎంబీబీఎస్. సీట్లను కోల్పోయింది.. పులివెందుల ,ఆదోని, మదనపల్లి, మార్కాపురం, పార్వతీపురం, అమలాపురం, బాపట్ల, నర్సీపట్నం, పెనుకొండ, పాలకొల్లు ప్రభుత్వ వైద్య కళాశాలల ను ప్రైవేట్ పరం చేయాలని , కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాలని చంద్ర బాబు ప్రభుత్వం నిర్ణయించడం శోచనీయం. దీనివలన ప్రతిభా వంతులైన పేద విద్యార్థులు వైద్య విద్యకు ^దూరం అవుతారు.ప్రతిభకు పాడె కట్టడమే. ఈ చర్య ఎన్ టి ఆర్ ఆశయాలకు విరుద్ధం వైద్య విద్యను ప్రైవేట్ పరం చేయవద్దని ,పులివెందుల మెడికల్ కళాశాల ను ప్రభుత్వ రంగం లోనే నడపాలని,ఈ విద్యా సంవత్సరంలోనే కళాశాల ను ప్రారంభించాలని తులసి రెడ్డి, ధ్రువ కుమార్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీయుతులు అనిల్ కుమార్ రెడ్డి,ఆనంద్ రెడ్డి,శంకర్ రెడ్డి,వినోద్ కుమార్ రెడ్డి,దీక్షిత్,ఓబులేసు యాదవ్,నూర్ బాషా,నాగరాజు, వెంగళ్ రెడ్డి,సుబ్రమణ్యం, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,వెంకటేష్,రామాంజ నేయ రెడ్డి,మహబూబ్ బాషా,బద్రి,నాగ రాజు, రమణ, వినయ్,సాయి, తదితరులు పాల్గొన్నారు.

## పాలీసెట్ లో మెరిసిన స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత కోచింగ్ విద్యార్థులు

ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం కి కృతజ్ఞతలు తెలిపిన సేవాసమితి అధ్యక్షులు మొమ్మెల రాజు



పులివెందుల(**కదిలించే వార్త) మే 15:** స్నేహిత అమృత హస్తం సేవా సమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో పాలీసెట్ ప్రవేశాలకు పాత రమణప్ప సత్రం పాఠశాలలో నిర్వహించిన ఉచిత కోచింగ్ నందు ఉత్తమ ర్యాంకు లు సాధించిన విద్యార్థులకు గురువారం అభినందన కార్యక్రమం లో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం లింగాల మండల విద్యాశాఖ అధికారి రామక్రిష్ణయ్య, జెఎన్ టీయూ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శేష మహేశ్వరమ్మ, సుబ్బారెడ్డి, హరిప్రసాద్ రెడ్డి,విజయానందన్ రెడ్డి, రామాంజనేయులు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు మొమ్మెల రాజు ల చేతులమీదుగా జ్ఞాపికలు, బహుమతులు అందజేసి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ పేద విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా వేసవి లో సైతం తమ సొంత పనులు మానుకుని కోచింగ్ ఇచ్చిన ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వైసీపీ నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు రామలక్ష్మణ్ రెడ్డి, వైసీపీ జిల్లా విద్యార్థి విభాగం కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి, సేవాసమితి బృందం తదితరులు పాల్గొన్నారు.

**పాలీసెట్ ఈ సంవత్సరం పాలీసెట్ లో ఉత్తమ ర్యాంకర్ లు వీరే:-**

1.సుందరేశ్వర్ - 110/120= 1642 2.పురందేశ్వరి - 106/120= 2462 3.సాత్విక్ రెడ్డి-106/120= 2490 4.నాగ శ్రీ వర్షిణి- 103/120= 3558 5.శ్రావణి - 100/120= 4720 6.సుహానా - 99/120= 4890 7.జ్యోష్న - 96/120= 6122 8.హాసిక - 95/120= 6424 9.భావన మాధురి 95/120= 6496 10.మోహిత్ రెడ్డి- 95/120= 6672 11.రూప రెడ్డి- 94/120= 7095 12.దుర్గా నాగేంద్ర - 94/120= 7124 13..యామిని - 92/120= 7964 14.వైష్ణవ్- 91/120= 8300 15.భవ్య- 89/120= 9203 16. ప్రణతి - 87/120= 10604

## స్టేట్ హజ్ హౌస్ కమిటీ కార్యాలయంలో బోర్డు సమావేశం

ఆంధ్రప్రదేశ్ నుండి హజ్ యాత్రలకు వెళ్లే యాత్రికుల ప్రయాణ సౌకర్యాలు, భోజన సదుపాయలు పై చర్చ

స్టేట్ హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా



పులివెందుల (**కదిలించే వార్త) మే 15:** విజయవాడ లబ్బి పెట్ ఏరియాలో గల స్టేట్ హజ్ హౌస్ కమిటీ కార్యాలయం నందు నిర్వహించిన బోర్డు మీటింగ్ నందు స్టేట్ హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా హాజరయ్యారు. హజ్ కమిటీ చెర్మెన్ హస్సన్ భాషా అధ్యక్షతన నిర్వహించిన బోర్డు మీటింగ్ కు ఏపీ లోని అన్ని జిల్లా ల డైరెక్టర్లు హాజరయ్యారు. హజ్ కమిటీ డైరెక్టర్లు అందరు కలిసి కమిటీ యొక్క సభ్యులందరు మొదటి సారిగా దిగిన చిత్రపటాన్ని చెర్మెన్ హస్సన్ భాషా కి బహుకరించారు.అనంతరం ఈ నెల 18 వ తేదీ ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుండి హజ్ యాత్రలకు వెళ్లే యాత్రికుల ప్రయాణ సౌకర్యాలు, భోజన సదుపాయలు గురించి చర్చించారు.హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం సోదరులను విజయవాడ లోని తుమ్మలపల్లె కలక్షేత్రం లో వసతులను కూర్చారు. కలక్షేత్రం నుండి హైదరాబాద్ ఎయిర్పోర్ట్ కు వెళ్లి అక్కడి నుండి మక్కా మదీనాకు చేరే అన్ని సౌకర్యలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిధిగా "ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్నారని చెర్మెన్ హాసన్ భాషా మీటింగ్ నందు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ హజ్ కమిటీ మెంబర్లు మరియు ఈఓ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి తాగునీరు అందించడమే లక్ష్యం
## టిడిపి పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి



వేంపల్లె (కదిలించే వార్త) మే 15: వేంపల్లె పంచాయతీ పరిధిలోని ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి లక్ష్యంగా తీసుకొన్నట్లు టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక పాపాఘ్ని నదిలో నూతనంగా వేసిన తాగునీటి ఫిల్టర్ లను టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రామమునిరెడ్డిలు ప్రారభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో నీటి ఎద్దడిని నివారించేందుకు జిల్లా కలెక్టర్ దృష్టికి మాజీ ఎమ్మెల్సీ, పులివెందుల ఇన్ ఛార్జ్ బిటెక్ రవీంద్రనాథ్ రెడ్డి తీసుకెళ్లి పాపాఘ్ని నదిలో తాగునీటి ఫిల్టర్స్ వేసేందుకు రూ 1.50 కోట్ల నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. అ నిధులతో 6 తాగునీటి ఫిల్టర్స్ వేయడం జరిగిందని చెప్పారు. అలాగే మరో 2 రెండు బోర్లు కూడ వేయడం జరుగుతుందని చెప్పారు. నూతనంగా వేసిన ఫిల్టర్స్ ద్వారా వేంపల్లె గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికి పాపాఘ్ని నీటిని సరఫరా చేస్తారని చెప్పారు. పాపాఘ్ని నదిలో కొత్త ఫిల్టర్స్ వేయడం ద్వారా నీటీ కష్టాలు ప్రజలకు తీరడం జరుగుతుందని చెప్పారు. పిబిసి నుండి కృష్ణా జలాల కూడ త్వరలో పాపాఘ్ని నదికి రావడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటికే నందిపల్లె చెరువుకు కృష్ణాజలాలు రావడం పట్ల పాపాఘ్ని నదిలో కూడ భూగర్భ జలాలు కొద్ది మేరకు పెరిగినట్లు చెప్పారు. పాపాఘ్ని నదికి కృష్ణా జలాలు వస్తే భూగర్భ జలాలు పెరిగి అడుగంటి పోయిన నీటి బోర్లలో నీటి మట్టం పెరుగుతుందని అన్నారు. గ్రామ పంచాయతీకి కార్యదర్శిని కూడ నియమించడం జరిగిందని తెలిపారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎక్కడ అపరిశుభ్రత లేకుండా కార్యదర్శి చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, టిడిపి నాయకులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# తూపల్లెలో నిలిచి పోయిన రోడ్డు పనులు

–రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు

–అవస్థలు పడుతున్న ప్రజలు



వేంపల్లె (కదిలించే వార్త) మే 15: మండలంలోని అలిరెడ్డిపల్లె పంచాయతీ పరిధిలోని తూపల్లెలో రోడ్డు పనులు నిలిచి పోయాయి. దీంతో కురిసిన కొద్దిపాటి వర్షానికే రోడ్డుపై మడుగుల వర్షపు నీరు నిలిచి పోయింది. రోడ్డుపై వర్షపు నీరు నిలిచి పోవడంతో అ రహదారిలో వెళ్లే రైతులు, ప్రజలు అవస్థలు పడుతూ వర్షపు నీటిలోనే నడుస్తున్నారు. కొన్ని ఎళ్ల నుండి తూపల్లె గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వద్ద వర్షపు నీరు నిల్వ ఉండడంతో సిమెంట్ వేయాలని టిడిపి నేతలు ఎమ్మెల్సీని కోరడంతో రూ 10 లక్షలతో సిమెంట్ రోడ్డు వేసేందుకు నిధులు మంజూరు చేయడం జరిగింది. దీంతో సిమెంట్ రోడ్డు పనులు చేసేందుకు కంకరను కూడ తొలి పనులు చేసేందుకు సిద్ధం చేశారు. అయితే టిడిపికి చెందిన మరో వర్గం నేతలు రోడ్డు పనులు జరగకుండా అడ్డుకున్నారు. దీంతో రోడ్డు పనులు జరగకుండా నిలిచి పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల వద్ద వర్షపు నీరు నిల్వ ఉండడంతో పాఠశాలలు తెరిచిన తర్వాత విద్యార్థులు కూడ మురికి నీటిలోనే పాఠశాలలకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుంది. పాఠశాల వద్ద సిమెంటు రోడ్డు వేస్తే అ ప్రాంతంలో ఉన్న కొన్ని వీధుల్లోని నీరు పోయేందుకు అవకాశం ఉండదని అ నీరు పోయే విధంగా పనులు చేసిన తర్వాత ప్రధాన రోడ్డుపై సిమెంట్ రోడ్డు వేయాలని మరో వర్గం నేతలు అంటున్నారు. పాఠశాల వద్ద వర్షపు నీరు నిల్వ లేకుండా ఉండేందుకు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బందులు తొలిగేందుకు సిమెంట్ రోడ్డు వేస్తే బాగుంటుందని అ గ్రామంలోని మరి కొందరు అంటున్నారు. ఏది ఏమైనప్పటికి వర్గ పోరుతో అరకొరగా జరుగుతున్న అభివృద్ధి పనులకు చెందిన సిమెంట్ రోడ్డు పనులు అగి పోవడం జరిగింది.

# కార్డుదారులకు రేషన్ బియ్యం అందజేయాలి
## తాహసిల్దారు హరినాథ్ రెడ్డి



వేంపల్లె (కదిలించే వార్త) మే 15: తెల్ల రేషన్ కార్డులు ఉన్న వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం అందజేసే రేషన్ బియ్యాన్ని డీలర్లు సరఫరా చేయాలని తాహసిల్దారు హరినాథ్ రెడ్డి ఆదేశించారు. గురువారం వేంపల్లెలోని రేషన్ షాపులను తాహసిల్దారు హరినాథ్ రెడ్డి తనీఖీలు చేపట్టారు. అలాగే బియ్యం స్టాక్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సరఫరా చేసే నిత్యావసర సరుకులను ప్రతి కార్డు దారునికి సకాలంలో అందజేసి డీలర్లు ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. బియ్యం పంపిణీలో అక్రమణలకు పాల్పడితే అలాంటి డీలర్లుపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. తూకల్లో కూడ మోసం చేయకుండా ప్రజలకు బియ్యం పంపిణీ చేయాలని కోరారు. ప్రజల నుండి పిర్యాదులు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత రేషన్ డీలర్లుపై ఉందన్నారు. బియ్యం పంపిణీ కావడం లేదని కార్డుదారుల నుంచి పిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. బియ్యం నిల్వ ఉన్న డీలర్లు అందరూ బియ్యం పూర్తిగా అయి పోయే వరకు పంపిణీ చేయాలని చెప్పారు. ఈయన వెంట ఆర్ఐ లోకేష్, డీలర్ ఈశ్వరయ్య, విఆర్ఓలు పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల బాలికలు జాగ్రత్తలు వహించాలి



వేంపల్లె (కదిలించే వార్త) మే 15: ఆరోగ్యం పట్ల టీనేజ్ లో ఉన్న బాలికలు జాగ్రత్తలు వహించాలని హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ ఉన్నిసా బేగం అన్నారు. గురువారం తాళ్ళపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని హరిజనవాడ, వేంపల్లె 1లోని అంగన్వాడీ కేంద్రంలో టీనేజ్ ప్రెగ్నెన్సీ పై బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. టీనేజ్ వయస్సులో గర్భవతి కావడం మంచిది కాదన్నారు. 13 సం నుండి 19 సం మధ్య ఉండే వయస్సు గల బాలికలను టీనేజర్స్ అంటారని చెప్పారు. టీనేజ్ వయస్సులో ఉన్న బాలికలకు శరీరంలో మార్పులు అనేవి ఉండవని చెప్పారు. టీనేజ్ ప్రెగ్నెన్సీ కావడం పట్ల పిల్లల చదువు ఆగిపోవడంతో పాటు ఆర్థికంగా ఇతరులపై ఆధార పడతారని చెప్పారు. టీనేజ్ ప్రెగ్నెన్సీలో నెలలు నిండకుండానే కాన్పు కావడం జరుగుతుందని చెప్పారు. రక్తహీనత, పోషకాహార లోపం, కాన్పు సమయములో రక్త స్రావం, కాన్పు తర్వాత రక్త స్రావం జరగడం లాంటివి ఉంటాయని చెప్పారు. మాతృ మరణాలు, శిశు మరణాలు జరగవచ్చు అన్నారు. గర్భవతి కావడానికి సరి అయిన వయస్సు 20 నుండి 30 సంవత్సరాలు అన్నారు. గర్భం దాల్చే వయస్సు కంటే తక్కువగా ఉన్నప్పుడు పూర్తిగా శరీరం ఎదుగుదల లేకుండా ముందే ప్రెగ్నెన్సీ అయితే దానిని టీనేజ్ ప్రెగ్నెన్సీ అంటారని చెప్పారు. బాల్య వివాహాలు అనర్థాలకు దారి తీస్తాయాని చెప్పారు. బాల వివాహాలు చేపట్టడం చట్ట రీత్యా నేరమని చెప్పారు. బాల్య వివాహాలు చేసిన తల్లితండ్రులు, పురోహితులకు, ప్రోత్సహించిన బంధువులకు చట్టం ప్రకారం శిక్ష అర్హులు అవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు జి. లక్ష్మీ దేవి, ఎ. లక్ష్మీ దేవి, మహిళా పోలీసు అర్చన, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలీ సెట్ లో శ్రీనివాస పాఠశాల విద్యార్థి ప్రతిభ



వేంపల్లె (కదిలించే వార్త) మే 15: పాలీ సెట్ లో శ్రీనివాస పాఠశాలకు చెందిన విద్యార్థి అరవింద్ రెడ్డి ప్రతిభ చాటినట్లు అ పాఠశాల కరస్పాండెంట్ కేశవులు తెలిపారు. గురువారం విడుదలైన పాలీ సెట్ ఫలితాల్లో అరవింద్ రెడ్డికి 125 మార్కులకు గాను 109 మార్కులు వచ్చినట్లు కరస్పాండెంట్ కేశవులు తెలిపారు. దీంతో అరవింద్ రెడ్డికి రాష్ట్ర స్థాయిలో 1800 ర్యాంకు వచ్చినట్లు చెప్పారు. ఎలాంటి కోచింగ్ లేకుండా పాలీ సెట్ పరీక్షల్లో అత్యంత ప్రతిభ చాటినట్లు చెప్పారు. పదోతరగతి పరీక్షల్లో కూడ 600కు 591 మార్కులు సాధించినట్లు చెప్పారు. పాఠశాల శ్రమకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. గురువారం పాలీ సెట్ లో మంచి మార్కులు సాధించిన విద్యార్థి అరవింద్ రెడ్డికి కరస్పాండెంట్ కేశవులు అభినందించారు.

# కాటన్ దొర జల హితుడు,జన హితుడు
## పిసిసి అధికార ప్రతినిధి నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె (కదిలించే వార్త) మే 15: సర్ ఆర్థర్ కాటన్ దొర జల హితుడు, జన హితుడని పిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి కొనియాడారు. గురువారం వేంపల్లెలో కాటన్ దొర 222 వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ కాటన్ దొర ఆంగ్లేయుడైనప్పటికీ సమాజ సేవ పరమావధిగా భావించి భారతీయుల,ప్రత్యేకించి ఆంధ్రుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయినట్లు చెప్పారు. 1847-1852 మధ్య కాలంలో గోదావరి నది మీద ధవళేశ్వరం వద్ద ఆనకట్ట నిర్మించి క్షామ పీడిత ప్రాంతమైన గోదావరి జిల్లాలను సస్య శ్యామలం చేసి దుఃఖ దాయిని అయిన గోదావరి నదిని సుఖ దాయినిగా చేశారని తెలిపారు. కృష్ణా నదిపై విజయవాడ వద్ద ఆనకట్ట నిర్మాణం, కావేరి నదిపై ఆనకట్ట నిర్మాణం కాటన్ దొర కృషి వల్లనే అన్నారు. 1863-1870 మధ్య కాలంలో కర్నూల్ - కడప కాలువను నిర్మించి కర్నూల్, కడప జిల్లాలలో కొంత ప్రాంతానికి సాగు నీరు, త్రాగునీరు అందించడమే కాక తుంగభద్ర, పెన్నా నదుల అనుసంధానంతో నదుల అనుసంధానంకు శ్రీకారం చుట్టారని చెప్పారు. కాటన్ దొర స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వాలు సాగునీటి రంగానికి ఎంతో ప్రాముఖ్యత ఇచ్చినట్లు తెలిపారు. మొత్తం బడ్జెట్ లో 15 నుంచి 17 శాతం సాగునీటి రంగానికే కేటాయించి ఖర్చు చేసేవారని చెప్పారు. శ్రీశైలం, సాగర్, ప్రకాశం బ్యారేజ్, ధవళేశ్వరం బ్యారేజ్ లను నిర్మించి ఆంధ్రప్రదేశ్ ను కాంగ్రెస్ పార్టీ అన్నపూర్ణగా మార్చిందని చెప్పారు. జల యజ్ఞం క్రింద పలు ప్రాజెక్టులలో సింహ భాగం పూర్తి చేసింది కాంగ్రెస్ పార్టీనే అన్నారు. భారత తొలి ప్రధాని పండిట్ నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలని అభివర్ణించారని తెలిపారు. తెలుగు దేశం, వైకాపా ప్రభుత్వాలు సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రమణ్యం, వేంపల్లె, వేముల, పెండ్లిమర్రి, చక్రాయపేట మండల శాఖ అధ్యక్షులు రామకృష్ణ, వెంకటేష్, మహబూబ్ బాషా, రామాంజనేయ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు, రమణ, వినయ్, బద్రి, వేమయ్య, వేమా రాజా, రవి, సాయి పాల్గొన్నారు

# గుడిసెలో ఉంటున్నాం ఇందిరమ్మ
## భరోసా కల్పిస్తే ఇళ్లు నిర్మించుకుంటాం
### అధికారులను వేడుకుంటున్న అర్షం నాగమల్లు



ఆత్మకూర్ / (కదిలించే వార్త) మే 15:/మే/ 15/పూరి గుడిసెలో ఉంటున్నామని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం కింద ఆర్థిక సహాయం చేస్తే ఇల్లు నిర్మించుకుంటామని అర్షం నాగమల్లు అధికారులను వేడుకుంటున్నారు. ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామానికి చెందిన అర్షం నాగమల్లు తనకు గుంట భూమి కూడా లేదని రోజు కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నానని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ళు పథకానికి నేను పూర్తి అర్హుడనని అధికారులు నా యొక్క ఇళ్ళు ను పర్యవేక్షించి నాకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని వేడుకుంటున్నానని తెలిపారు.

# రైతుకు భవిష్యత్తు భరోసాగా ఆయిల్ ఫామ్ తోట సాగు
## టి మధులిక ఉద్యానవన శాఖ అధికారి




నడికూడ (కదిలించే వార్త) మే 15:హనుమకొండ జిల్లా నడికుడ మండలం రాయపర్తి గ్రామంలో రైతు వంతడుపుల సుజాత ఆయిల్ ఫామ్ తోటలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ ఫామ్ తోటల సాగు పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఆయిల్ ఫామ్ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భవిష్యత్తులో ఆయిల్ ఫామ్ 100% భరోసా కల్పిస్తుంది. రామ్ చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ సతీష్ నారాయణ మాట్లాడుతూ ఇంకా విస్తీర్ణం పెంచేందుకు రైతులు ముందుకు రావాలని కోరారు సాగు చేసే రైతులకు ఆయిల్ ఫామ్ టన్నుకు ధర 21000 ఉంది. త్వరలోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తాము. అదేవిధంగా నీటి యజమాన్య పద్ధతులపై అవగాహన ఆయిల్ ఫామ్ తోటలకు డ్రిప్పు ద్వారా ఎరువులు పంపే విధానాన్ని రైతులకు వివరించడం జరిగినది. ఆయిల్ ఫామ్ సాగు చట్టబద్ధతతో కూడుకున్నదని మంచి యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడికి కృషి చేయాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి మధులిక, హెచ్ ఓ టెక్నికల్ రాకేష్, రామ్ చరణ్, ఆయిల్ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ సతీష్ నారాయణ, ఫీల్డ్ ఆఫీసర భరత్ తదితర రైతులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఏసిపి





నల్లబెల్లి (కదిలించే వార్త) మే 15: నర్సంపేట పరిధిలోని నల్లబెల్లి పోలీస్ స్టేషను నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వి. గోవర్ధన్, ఏసీపి రవీందర్ రెడ్డి కి పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు.అనంతరం ఏసీపీ పోలీస్ స్టేషన్‌లను తనిఖీ చేసి పోలీస్ సిబ్బంది పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణ గురించి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు . మూడు చెక్కలపల్లెలో హత్యకు గురైన కొమ్మలు కుటుంబ సభ్యులు ఎలాంటి అవాంఛనీయ చర్యలకు పాల్పడకుండా కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏసీపి రవీందర్ రెడ్డి, స్థానిక ఎస్సై గోవర్ధన్, ఏఎస్ఐ లక్సమారెడ్డి , కానిస్టేబుల్ సాయిలు, చంద్రయ్య,రాకేష్,బాలు,శ్రవణ్, పూర్ణచందర్,తదితరులు పాల్గొన్నారు.

# అండర్-25 క్రికెట్ సెలెక్షన్స్ ప్రారంభించిన కుడా
## చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

హెచ్ సి ఏ లో వరంగల్ క్రికెట్ ది కీలక పాత్ర.

'కూడా' ఆధ్వర్యంలో క్రికెట్ స్టేడియం నిర్మాణనికి కృషి.





వరంగల్ (కదిలించే వార్త) మే 15: గ్రామీణ జిల్లా క్రికెటర్లను వెలుగులోకి తెచ్చేందుకు జూన్ నెల మొదటి వారంలో జరిగే అండర్ 25 ఇంటర్ డిస్ట్రిక్ట్ లీగ్ లో పాల్గొనే ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టు ఎంపిక చేసే క్రమంలో నిర్వహిస్తున్న వరంగల్, హన్మకొండ, భూపాలపల్లి, జనగాం, ములుగు, మహబూబాద్ 6 జిల్లాల మధ్య జరిగే ఇంట్రా డిస్ట్రిక్ట్ లీగ్ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టు ఎంపిక సందర్భంగా కరుణాపురంలోని వంగపల్లి క్రికెట్ మైదానంలో రెండు రోజులపాటు జరుగుతున్న క్రికెట్ సెలెక్షన్స్ ను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకొని, అందరి అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ రానున్న రోజుల్లో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టు కీలక పాత్రగా మర బోతుందని, అందులో భాగంగా అతి త్వరలో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) పరిధిలో క్రికెట్ స్టేడియం స్థల సేకరణ కోసం సిఎం తో స్వయంగా మాట్లాడటం కూడా జరిగినదని తెలిపారు. వరంగల్ క్రికెట్ క్రీడాకారులు, రంజీ, ఐపీఎల్, ఇండియా జట్టు కి ఎంపిక కావాలని, అందుకు తన వంతు సహాయా సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు. అదే విధంగా కార్యదర్శి చాగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంపికైన ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి 6 జట్లను, మూడు టర్ఫ్ వికెట్ క్రీడా మైదనాలైన వరంగల్ జిల్లాలోని మొగిలి చర్ల, హన్మకొండ లోని రెడ్డిపురం, జనగాం జిల్లాలోని వంగపల్లి క్రికెట్ టర్ఫ్ క్రీడా మైదానంలో 5 రోజుల పాటు లీగ్ పోటీల్లో పాల్గొంటారని, ఇందులో ప్రతిభ కనబరిచిన క్రీడాకారుల నుండి ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టు ఎంపిక చేసి అండర్ 25 టూ - డే లీగ్ పోటీలకి పంపించ నున్నామని, కాగా 150 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్న ఈ ఎంపికలకి సెలెక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ వ్యవహరించగా, సెలెక్టర్ కమిటీ మెంబెర్స్ అష్ఫల్ , పవన్, జిల్లా సంయుక్త కార్యదర్శి బస్వరాజు ఉపేందర్, ఉపాధ్యక్షుడు తోట రాము, కుమార్, కోచ్ గోవింద్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# కడప అవినీతి మేయర్ పై మున్సిపల్ శాఖ
## అనర్హత వేటు నిర్ణయం హర్షనీయం
### టిడిపి నాయకులు మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి..



కడప (కదిలించే వార్త) మే 15: కడప నగరపాలక సంస్థ మేయర్ సురేష్ బాబు పై రాష్ట్ర మున్సిపల్ శాఖ అనర్హత వేటు నిర్ణయంతో మేయర్ అక్రమ అరాచకాల నుంచి కడప నగరపాలక సంస్థకు విముక్తి కలిగిందని తెలుగుదేశం పార్టీ నాయకులు మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు చట్టం దృష్టిలో అందరూ సమానమే అని మరోమారు నిరూపించిన మున్సిపల్ శాఖకు కూటమి ప్రభుత్వం తరుపున కడప నగర నియోజకవర్గ ప్రజానీకంగా అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. కడపలో వైసిపి నాయకులు కార్పొరేషన్ తమచేతిలో ఉందని ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్లు ప్రజల సొమ్మును ఇష్టానుసారంగా దోచుకొని దాచుకొని ప్రజల చేత ఎన్నికైన కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి ని మహిళ అని కూడా చూడకుండా ఎంత అగౌరా పరిచారో ప్రజలందరూ చూశారన్నారు. కానీ నేడు చట్టం దృష్టిలో దోషిగా మిగిలిన ఈ మేయర్ మాజీ మేయర్ అయిపోయాడు. కూటమి ప్రభుత్వంలో అవినీతి అరాచకాలకు తావు ఉండదని అవినీతికి పాల్పడితే ఎంతటి వారినైనా శిక్షించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

# న్యాయం చేయండి గ్రామస్తుడు ఆనందరావు ఆవేదన



కడప (కదిలించే వార్త) మే 15: నా స్థలాన్ని ఆక్రమించడమేకాకుండా తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న వారి పట్ల తగిన చర్యలు చేపట్టి నాస్థలాన్ని నాకు అప్పగించేలా తగిన చర్యలు చేపట్టాలని బాధితుడైన వల్లూరు మండలం, తోళ్లగంగనపల్లె గ్రామస్తుడు ఆనందరావు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు ఆయన తన సమస్యను మీడియా దృష్టికి తీసుక వచ్చారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఈ ప్రాంతంలో 16 సంవత్సరాల కిందట ఇల్లు నిర్మించుకుని జీవిస్తున్నానని తెలిపారు. అయితే ఇరుగుపొరుగు వారు తమ స్థలాన్ని ఆక్రమించడమే కాకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడటం తీవ్ర ఆవేదనకు గురి చేస్తున్నారని,దౌర్జన్యకారుల కారణంగా తనతోపాటు తన తల్లి, కుటుంబ సభ్యులు మానసికంగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొవాల్సి వస్తోందన్నారు. ఈ విషయంగా తాను ఇప్పటికే తహసీల్దార్, పోలీసులకు ఫిర్యాదు చేశానన్నారు. తాజాగా తన స్థలాన్ని సర్వే చేయగా తన స్థలం ఆక్రమణకు గురైనట్లు వెల్లడైందన్నారు. సర్వేలో తన స్థలంలో అక్రమ నిర్మాణాలు జరిగినట్లు వెల్లడైన కారణంగా వాటిని తొలగించాలని వేడుకోవడంతోపాటు సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నానని పేర్కొన్నారు.

# కడప అవినీతి మేయర్ పై మున్సిపల్ శాఖ అనర్హత

వేటు నిర్ణయం హర్షనీయం

టిడిపి 13వ డివిజన్ ఇంచార్జ్, 14, 15 క్లస్టర్

తెలుగుదేశం నాయకులు చిట్టి బోయిన సుబ్బరాయుడు యాదవ్



కడప (కదిలించే వార్త) మే 15: కడప నగరపాలక సంస్థ మేయర్ సురేష్ బాబు పై రాష్ట్ర మున్సిపల్ శాఖ అనర్హత వేటు నిర్ణయంతో మేయర్ అక్రమ అరాచకాల నుంచి కడప నగరపాలక సంస్థకు విముక్తి కలిగిందని చట్టం దృష్టిలో అందరూ సమానమే అని మరోమారు నిరూపించిన మున్సిపల్ శాఖకు కూటమి ప్రభుత్వం తరుపున కడప నగర నియోజకవర్గ ప్రజానీకంగా అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. కడపలో వైసిపి నాయకులు కార్పొరేషన్ తమచేతిలో ఉందని ఆడిందే ఆట, పాడిందే పాట అన్నట్లు ప్రజల సొమ్మును ఇష్టానుసారంగా దోచుకొని దాచుకొని ప్రజల చేత ఎన్నికైన కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి ని మహిళ అని కూడా చూడకుండా ఎంత అగౌరా పరిచారో ప్రజలందరూ చూశారన్నారు.కానీ నేడు చట్టం దృష్టిలో దోషిగా మిగిలిన ఈ మేయర్ మాజీ మేయర్ అయిపోయాడు. కూటమి ప్రభుత్వంలో అవినీతి అరాచకాలకు తావు ఉండదని అవినీతికి పాల్పడితే ఎంతటి వారినైనా శిక్షించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

# ఓరుగల్లు శివ శక్తుల సంక్షేమ సంఘం సదస్సులో
## పాల్గొన్న కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



వరంగల్ (కదిలించే వార్త) మే 15: వరంగల్ ఉర్సుగుట్ట నాని గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ఓరుగల్లు శివశక్తుల సంక్షేమ సంఘం 'చౌదరి' బిరుదాంకిత కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివశక్తులు ఇరువురికీ శాలువాలతో సన్మానించిన అనంతరం 'చౌదరి' బిరుదాంకితలకు అవార్డులను అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ శివశక్తుల సంక్షేమ సంఘం అనేది తెలంగాణ ప్రాంతంలో ఉన్న ఒక ప్రత్యేకమైన సామాజిక వ్యవస్థ అని ఈ వ్యవస్థలో వీరు దేవాలయాలకు లేదా ఇతర మతపరమైన కార్యక్రమాలకు ప్రత్యేకంగా అంకితం చేయబడిన వారుగా పరి గణిస్తారని, శివ శక్తుల సంక్షేమ సంఘం అనేది సంక్షేమం, హక్కుల కోసం పని చేసే ఒక సంస్థలాగా విద్యా, ఆర్థిక, సామాజిక సహాయం అందిస్తూ సామాజికంగా కుడా చాలా మందికి సాయాన్ని అందిస్తారని కొనియాడారు.

# వక్ఫ్ బోర్డు బిల్ సవరణకు వ్యతిరేకంగా బహిరంగ సభ
## పోస్టర్స్ ఆవిష్కరించిన మంత్రి కొండా సురేఖ



వరంగల్ (కదిలించే వార్త) మే 15: వక్ఫ్ బోర్డు బిల్ సవరణలకు వ్యతిరేకంగా ముస్లిం మత పెద్దలు ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభ ఈనెల 18న ఇస్లామిక్ కాలేజ్ గ్రౌండ్‌లో జరగనుంది. ఈ సభ పోస్టర్‌ను రాష్ట్ర మంత్రి కొండా సురేఖ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి సభలో పాల్గొనాల్సిందిగా ఆహ్వానించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా ఇండియన్ ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షుడు మౌలానా మహమ్మద్ ఖలీద్ ఫైజుల్లా రెహమానీ, ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ హాజరుకానున్నారు. కార్యక్రమంలో మౌలానా ఫసియుద్దీన్ ఖస్మీ, ఏఐఎంఐఎం నేత సుభాన్, మౌలానా అతికురహమాన్ , మునవర్ హుస్సేన్ ,జుబేర్ బుక్ స్టాల్, జుబేర్ ,మహమ్మద్ సుభాన్, సయ్యద్ కొద్దూస్, సయ్యద్ వసీం ఖలీల్,మత పెద్దలు తదితరులు పాల్గొననున్నారు. ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు సంబంధించి ప్రతిపాదిత సవరణలు ముస్లింల హక్కులను భంగపర్చే విధంగా ఉన్నాయని, వాటికి వ్యతిరేకంగా సమాజాన్ని ఒకటిగా చేయడం కోసం ఈ సభ నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. సభ విజయవంతం కావాలని ప్రజలను కోరారు.

## కార్మిక హక్కుల పరిరక్షణపై జరిగే

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.

లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

పాత కార్మిక చట్టాలను అమలు చేయాలి

కార్మిక సంఘాల డిమాండ్




కడప (కదిలించే వార్త) మే 15: నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో నియంత పాలన కొనసాగిస్తున్నాడని, రాత్రికి రాత్రే కార్మికుల హక్కులకు భంగం కలిగేలా లేబర్ కోడ్స్ తెచ్చి కాషాయ పాలన కొనసాగిస్తున్నాడని నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మికుల హక్కులను కాపాడాలని కోరుతూ దేశంలోనే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన దేశవ్యాప్త సమ్మె జరుగుతుందని, కార్మిక సోదరులందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం కడప నగరంలోని ఓంశాంతి నగర్ లో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయం నందు సమ్మెకు సంబంధించిన పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా టియుసిసి, యుటియుసి, ఏఐసిసిటియు నాయకులు జయవర్ధన్, సుబ్బారాయుడు, బందెల ఓబయ్య లు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ పరిపాలన అంతా కార్పొరేట్ కరణ,ప్రైవేటీకరణ, కాషాయీకరణ లక్ష్యాలతో ముందుకు పోతూ కార్మిక కర్షక రైతుల పట్ల నిర్లక్ష్యం చేస్తూ, కార్మికుల హక్కులకు బంగారం కలిగేలా లేబర్ కోడ్స్ తెచ్చి నియంతంగా పరిపాలన కొనసాగిస్తున్నారని వారు వాపోయారు. దేశంలో కార్మికులకు నెలసరి వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకలను తక్షణమే ఆపాలని, అవుట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. మోడీ కార్మికులకు రైతులకు ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చకుండా కేవలం తన స్వార్థలాభ ప్రయోజనాల కోసం, రాజకీయ కుటిలా ప్రయత్నాలను చేస్తూ దేశంలో అనిల్ అంబానీ ఆదానీలకు ప్రభుత్వ రంగ సంస్థలను కట్టబెట్టాలని ప్రయత్నం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఆపకపోతే మోడీ ప్రభుత్వాన్ని రాబోయే కాలంలో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని, కార్మికుల హక్కుల పరిరక్షణకై జరిగే దేశవ్యాప్త సమ్మెను అందరు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు భరత్, రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అడ్మిషన్లు, కార్పొరేట్

# స్కూల్ లపై చర్యలు తీసుకోవాలి

ఎడి మునీర్ ఖాన్ కి వినతి పత్రం ముందస్తు అడ్మిషన్లపై వినతి పత్రం సమర్పించడమైనది

ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి. ప్రోగ్రెసివ్ స్టూడెంట్ ఫెడరేషన్ డిమాండ్



కడప (కదిలించే వార్త) మే 15: విద్యార్థుల తల్లిదండ్రులు నిలువ దోపిడీ చేస్తున్న కార్పొరేట్ స్కూల్ యాజమాన్యాలు పట్టించుకోని విద్యాశాఖ అధికారులు. జిల్లాలో ప్రైవేటు,కార్పొరేటు విద్యా సంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీలకు పాల్పడుతున్నాయని, అడ్మిషన్ల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యా హక్కు చట్టాన్ని లెక్కచేయకుండా నడుస్తున్నాయని అయిన విద్యా శాఖ అధికారులు నిద్ర మత్తులో వున్నారని ప్రోగ్రెసివ్ స్టూడెంట్ ఫెడరేషన్(పిఎస్ఎఫ్)జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా లో ప్రైవేటు,కార్పొరేటు విద్యా సంస్థలు ఎదేచ్చగా విచ్చల విడిగా బస్ ఫీజు , యూనిఫామ్ ఫీజు, డెవలప్మెంట్ ఫీజు, బుక్స్ ఫీజు నా పేరుతో విద్యను వ్యాపారం చేస్తూ ఉన్నారు. విద్యా హక్కు చట్టానికి భిన్నంగా వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను నిలువుదోపిడీ లకు పాల్పడుతున్నారు అన్నారు.విద్యా హక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్నారు అని అన్నారు.బహిరంగంగా ప్రైవేటు,కార్పొరేటు విద్యా సంస్థలు విచ్చలవిడి తనానికి పాల్పడుతున్న విద్యా శాఖా అధికారులు మొద్దు నిద్రలో వున్నారని అన్నారు.కడప జిల్లా లోని కడప ప్రొద్దుటూరు బద్వేల్ మైదుకూరు జమ్మలమడుగు పోరుమామిళ్ల ఒంటి ప్రాంతాలలో అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్నా ప్రవేట్ మరియు కార్పొరేట్ స్కూల్స్ పై ఫీజులు నియంత్రణ చట్టం తేవాలని,అధిక ఫీజులు అరికట్టాలని విద్య హక్కు చట్టం పరిశ్రమలు చేయాలని నిబంధనలకు విరుద్ధంగా పాలపడుతున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై విద్యాశాఖలు చర్యలు తీసుకోవాలని ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఉద్యమ కార్యచరణ చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్థాయిలో పంటల ప్రణాళిక




పులివెందుల (కదిలించే వార్త) మే 15: సుస్థిర వ్యవసాయ కేంద్రం ఆధ్వర్యంలో పులివెందుల రైతు ఉత్పత్తిదారుల సంఘం పరిధిలోని ఆర్.తుమ్మలపల్లి గ్రామంలో రైతుల భాగస్వామ్యం తో భాగస్వామ్య గ్రామీణ గుణాత్మక విశ్లేషణ అనే సమావేశంగురువారం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికినాచురల్ ఫార్మింగ్ కోఆర్డినేటర్ శివార్జున రెడ్డి హాజరయ్యి రైతులతో గ్రామ పటం లో పంటలు సాగు చేసే భూముల రకాలు,పంటల రకాలను,పంటల విస్తీర్ణం ను,గ్రామంలో ఉన్న బోరుబావులు,కాలువలు,ఉమ్మడి వనరులను గుర్తించారు.గ్రామంలో ఉన్న నేలల రకాలను బట్టి పంటల చక్రం వేసి నెల వారిగా నమోదు అయిన వర్షపాతాని గుర్తించి,ఖరీఫ్,రబీ లో పంటలు సాగు చేసే కాలాన్ని,హార్వెస్ట్ చేసే కాలాన్ని గుర్తించారు.పంటలు సాగుకు ముందుగా నవధాన్యాలు వేసి 45 రోజుల తరువాత కలియ దున్నడం వలన భూమికి 12 టన్నుల సేంద్రీయ ఎరువు అందుతుంది అని తెలిపారు.పంటల యాజమాన్య పద్ధతుల్లో ఉపయోగించే రసాయనిక ఎరువులు,పురుగు మందులు తగ్గించి సేంద్రీయ, జీవన ఎరువులు ఉపయోగించాలని రైతులకు తెలియజేశారు.పండ్ల మొక్కలు కావలసిన రైతులకు సుస్థిర వ్యవసాయ కేంద్రం ద్వారా పండ్ల మొక్కలు ఉచితంగా ఇచ్చి 5 లేయర్ మోడల్ వేయించడం జరుగుతుందనిఆయన తెలిపారు.రైతులకు కావలసిన విత్తనాలు,బయో ప్రొడక్ట్స్ గురించి కిసాన్ మిత్ర హెల్ప్ లైన్ 8500983300 కు కాల్ చేయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ మెంటర్, ఎఫ్ పి ఓ చైర్మన్ అంకిరెడ్డి,సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి , రైతులు తదితరులు హాజరయ్యారు.

## ఈనెల 17న నగరంలో తిరంగా ర్యాలీ..

# హాజరుకానున్న మంత్రి నారా లోకేష్

ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో తిరంగా ర్యాలీ

కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపు



అనంతపురం, (కదిలించే వార్త) మే 15: ఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 17వ తేదీన నగరంలో తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. 17వ తేదీ ఉదయం 7.30 గంటలకు ఈ ర్యాలీ ప్రారంభమవుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ మరియు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ గారు పాల్గొంటున్నట్లు ఆయన వెల్లడించారు. నగరంలోని ఆర్ట్స్ కాలేజ్ నుండి టవర్ క్లాక్ మీదుగా సప్తగిరి సర్కిల్ వరకు జరగనుందన్నారు. ప్రధాని మోదీ నాయకత్వ పటిమ, సాయుధ దళాల పరాక్రమాన్ని ప్రజలకు వివరించేలా ఇది కొనసాగనుందన్నారు. మన దేశ సమైక్యతను అలాగే ఆర్మీకి మన మద్దతు తెలిపే విధంగా ఈ ర్యాలీలో కూటమి పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, మాజీ సైనికులతో పాటు అన్ని వర్గాల వారు హాజరుకావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు.

# సార్వత్రికసమ్మెకు డి బి ఎఫ్ సంపూర్ణ మద్దతు

డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్.



ఆత్మకూర్/ (కదిలించే వార్త) మే 15: మే 20 నాడు జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో దళిత,గిరిజనులు పాల్గొనాలని, మనువాద కార్పొరేట్ విధానాలను అమలు చేస్తున్న ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బిజెపి విధానాలపై ఐక్యంగా ఉద్యమించి భారత రాజ్యాంగ హక్కులను పరిరక్షించుకుందామని, 20 న జరిగే సమ్మెకు దళిత బహుజన ఫ్రంట్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ పిలుపునిచ్చారు. గురువారంనాడు హనుమకొండ లో ఏర్పాటు చేసిన సమావేశంలో చుంచు రాజేందర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగబద్ధంగా కల్పించిన హక్కులను కూడా రక్షణ కరువైందన్నారు. 11 ఏళ్ల మనువాద బిజెపి విధానాలు అట్టడుగు పేదల జీవితాలను మరింతగా దుర్భరం చేశాయన్నారు .దేశంలో 200 మంది కోటీశ్వరులు ఆస్తులు దేశంలో 40 శాతం మంది ప్రజల ఆస్థితో సమానమైందన్నారు మరో వైపున 40కోట్ల మంది మన భారతీయులు దారిద్ర్యరేఖకు దిగువన వున్నారని చెప్పారు. బిజెపి విధానాలు కార్పొరేట్ దిగ్గజాలకు వరాలు కురిపిస్తూ కష్టజీవులపై భారాలు వేస్తుందన్నారు

**స్వాతంత్రం కంటే ముందు నుండి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న**

29 కార్మిక చట్టాలను బీజేపీ సర్కార్ రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందన్నారు రాజ్యాంగబద్ధంగా ఆర్టికల్19 ప్రకారం సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు ,కనీస వేతనం పొందే హక్కులనుండి కార్మికులను దూరం చేస్తుందన్నారు తన మతోన్మాద కార్పొరేట్ విధానాలతో రాజ్యాంగ విరుద్ధంగా కార్మిక హక్కులను కాలరాస్తుందన్నారు కార్మికుల శ్రమను దోచి కార్పొరేట్ దిగ్గజాలకు దాచిపెడుతుందన్నారు అంబానీ ఆదాని లాంటి అపర కుబేరుల ప్రయోజనాలే దేశ ప్రయోజనాలుగా చూస్తుందన్నారు నూటికి 80శాతం మంది దళితులు గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో జాబు కార్డులు కలిగి ఉండి ఉపాధి కోసం రోజువారి పనికి వెళ్తున్నారని,దళితులకు ఆ ఉపాధికూడా లేకుండా చేయటానికి కేంద్ర బిజెపి సర్కార్ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు 80 కోట్ల మంది ప్రజలకు ఉపాధి నిచ్చే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్ లో కేవలం 86వేలకోట్ల రూపాయలు మాత్రమే కేటాయించిందన్నారు.

**పని దినాలను 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు.**

ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి సర్కార్ 11 ఏళ్ల కాలంలో 22 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండగా, ఉన్న ఉద్యోగాలను తొలగించిందన్నారు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ రంగ సంస్థలకు అప్పజేప్పడానికి కుట్రలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర మహిళ నాయకురాలు బొర్ర సంపూర్ణ,కేయూ జాక్ చైర్మన్ డా,మంద వీరస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల అనిత, కార్యదర్శి చుంచు నరేష్, నాయకులు కవిత,బిక్షపతి, రాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కుర్చీ కోసమే మేయర్ సురేష్ బాబుపై అనర్హత వేటు

రాష్ట్రంలో రాక్షస పాలన.. రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది

వేదికపై మేయర్ ఒక్కరే కూర్చోవాలి..అదే చట్టం

ఎమ్మెల్యేకు కుర్చీ వేయలేదని కక్ష సాధింపు అంటే ఎలా

న్యాయ వ్యవస్థపై మాకు గౌరవం ఉంది..న్యాయ పోరాటం చేస్తాం

వైసీపీ జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథరెడ్డి..




కడప (కదిలించే వార్త) మే 15:ఏపిలో కూటమి పాలనలో అభివృద్ధి లేదు కానీ కక్ష సాధింపులో మాత్రం ముందుంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు కడప జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి. ప్రత్యేకించి రాష్ట్రంలో రాక్షస పాలన, రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని, కడపలో కుర్చీల కోసం కుమ్ములాట నడుస్తోందన్నారు. కడప జిల్లా వైసీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ..'ఏపీలో అభివృద్ధి లేదని, ఇచ్చిన హామీల అమలు అసలే లేదన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగంతో కక్ష సాధింపులో భాగంగా రాక్షసానందం పొందుతున్నారన్నారు. కడప మేయర్ సురేష్ బాబు విషయంలోనూ అదే తీరులో వెళ్తున్నారన్నారు. నగర పాలక సంస్థకు అసలు యాక్ట్ లేదని, జిహెచ్ఎంసి యాక్టు అమలు చేసుకుంటున్నామన్నారు. మన రాష్ట్రానికి అసలు యాక్ట్ లేనే లేదన్నారు. జిహెచ్ఎం సి. యాక్టు చూపించి మా మేయర్ పై చర్యలు తీసు కోవడం విడ్డూరంగా ఉందన్నారు. మేయర్ కుమారుడి సంస్థకు కమిషనర్ రిజిస్టర్ చేస్తారని, అప్పుడు ఎందుకు రిజెక్ట్ చేయలేదని ప్రశ్నించారు. ఆరోపణల్లో ఒక్క అవినీతి చూపించ లేదని, కేవలం కుర్చీల కోసం కుమ్ములాట కోసం ఇదంతా జరుగుతోందన్నారు. వాళ్ళ పత్రికలే కుర్చీల కోసమే ఇదంతా జరుగుతుందని రాశాయన్నారు. ఎమ్మెల్యేకు చాలా కంపెనీలు ఉన్నాయని, మరి వాళ్ళు కాంట్రాక్టులు చేయవచ్చా అని ప్రశ్నించారు. మేయర్ తన వివరణలో కుమారుడి పనుల అంశం తన దృష్టికి రాలేదని వివరణ కూడా ఇచ్చారన్నారు. ఈ పనులపై ఎమ్మెల్యే మాధవిరెడ్డి నేరుగా ఫిర్యాదు చేసారని, ఇందులో రాజకీయం లేక ఏముందని ప్రశ్నించారు. నగరానికి ఆమె ఒక్క పైసా నిధులు తీసుకురాక పోగా కక్ష సాధింపులకు దిగడం సరికాదన్నారు. ఆరోపణల్లో ఏదైనా అవినీతి జరిగి ఉంటే చూపించే వారని, అలాంటిదేమీ లేకపోవడంతో కుర్చీ కుమ్ములాట కోసం ఇదంతా జరుగుతోందన్నారు. నగర పాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో వేదికపై మేయర్ ఒక్కరే కూర్చోవడం చట్టమని, ఎమ్మెల్యేకు కుర్చీ వేయలేదని కక్ష సాధింపు అంటే ఎలా అని ప్రశ్నించారు. కుర్చీ వెయ్యలేదని మేయర్ ఇంటిపై చెత్త వేయించడం, తప్పుడు ఫిర్యాదులు చేయించడం, ప్రభుత్వం మారిందని అవిశ్వాసం పెట్టి దించాలని ప్రయత్నం చేశారన్నారు. అది వీలు కాకపోవడంతో ఈ రకంగా కక్ష సాధింపునకు దిగుతున్నారు. చిన్న విషయాన్ని చూపి అనర్హత అనడం దారుణమని మండిపడ్డారు. వాళ్ళు పెడుతున్న కేసులు ఏవీ కోర్టుల్లో నిలబడటం లేదన్నారు. కడప మేయర్ సురేష్ బాబు విషయంలోనూ అదే తీరులో వెళ్తున్నారన్నారు. మాకు న్యాయవ్యవస్థపై నమ్మకం ఉందని, మేము న్యాయ పోరాటం చేస్తామని ఆయన చెప్పారు. ఈ ఈ సమావేశంలో వైసిపి నాయకులు పులి సునీల్ కుమార్ కార్పొరేటర్లు షఫీ, జయచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే మాధవీరెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిలు బహుజనుల ద్రోహులు

మేయర్ సురేష్ బాబు బీసీ కాబట్టే కక్ష్య సాధింపు

-ఎన్నికల ముందు హామీలిచ్చి

అధికారంలోకి వచ్చాక కక్ష్య సాధింపు చర్యలు

తప్ప చేసిందేమి లేదు

దళిత ఫోరం కన్వీనర్ కిషోర్ బూసిపాటి ధ్వజం..



కడప (కదిలించే వార్త) మే 15: కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి, అమె భర్త జిల్లా టిడిపి అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిలు బహుజనుల ద్రోహులని దళిత ఫోరం కన్వీనర్ కిషోర్ బూసిపాటి విమర్శించారు. కడపలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ముందు కడపను అభివృద్ధి చేస్తామంటూ అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక బహుజనులపై కక్ష్య సాధింపు చర్యలు తప్ప కడపలో వారు చేసిన అభివృద్ధి ఎమీ లేదని మండిపడ్డారు. ప్రత్యేకించి నగరపాలక సంస్థలో కూర్చీ కోట్లాటతోనే అమె పాలన సరిపోయిందని, ఒక బీసీ నేత మేయర్ గా ఉండటం చూసి ఓర్వలేకే అయనపై అనర్హత వేటు వేయించారని మండిపడ్డారు. ఎవరికైనా అనర్హత అనేది ఎన్నిక అయ్యేటప్పుడే పరిశీలిస్తారని, అన్ని పరిశీలించాకే అ వ్యక్తి మేయర్ గా ఎన్నికవుతారని చెప్పారు. అన్ని అర్హతలతో మేయర్ గా ఎన్నికైన సురేష్ బాబు ఇప్పుడు అనర్హత వేటు ఎలా వస్తారని ప్రశ్నించారు. ఎపి మున్సిపాలిటీ చట్టం 1965 ఇదే చెబుతుందని, అన్ని అర్హతలతో మేయరైన వ్యక్తిని ఎప్పుడూ అనర్హుడిగా ప్రకటించడం ఎంటని ప్రశ్నించారు. హెచ్ సబ్ సెక్షన్ (2) ప్రకారం నిబంధనలకు లోబడి ఒక కార్పొరేషన్ తరపున లేదా కార్పొరేషన్ చేత ఏదైనా కాంటాక్ట్ లో ఏదైనా భాగమును లేదా ప్రయోజనమును లేదా ఉద్యోగమును ఉపాధిని ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా స్వయంగా లేదా అతని భాగస్వామి ద్వారా లేదా అతను ఒక సమిష్టి హిందూ కుటుంబంనకు చెందిన వాడు అయిన ఎడల అటువంటి కుటుంబం యొక్క ఏదేని సభ్యుని చేత కలిగి ఉన్నారన్నారు. జైలు శిక్ష పడిన వ్యక్తి గాని, మతిస్థిమితం లేని వ్యక్తి గాని, ఇదివరకే మరొక పదవి అనుభవిస్తున్న వ్యక్తి గాని, లాభదాయకమైన ఉద్యోగమును నిర్వహిస్తున్న వ్యక్తులను అనర్హులుగా పరిగణింపబడతారని, మిగిలిన విషయాల్లో అర్హులుగానే ప్రకటింపబడతారన్నారు. మరి అలాంటప్పుడు సురేష్ బాబు ఎలా అనర్హుడు అవుతారని ఆయన ప్రశ్నించారు. కడప అభివృద్ధి చేస్తారని ఎమ్మెల్యేగా మాధవి రెడ్డిని గెలిపిస్తే గడచిన ఎడాదికాలంగా ఎంతో విలువైన సమయాన్ని కార్పొరేషన్ లో కుర్చీ కోసం కొట్లాడడానికి సరిపెట్టారన్నారు. మేయర్ సురేష్ బాబు బీసీ కావడం వల్ల ఆయనను ఎలాగైనా మేయరు పదవి నుంచి తొలగించాలని అనేక ప్రయత్నాలు చేశారని, ఆయన స్థానంలో మరో సామాజిక వర్గం వ్యక్తి ఉంటే ఇలా ప్రవర్తించేవారు అని ప్రశ్నించారు. మేయర్ పదవి నుంచి సురేష్ బాబు అనర్హుడిగా ప్రకటించిన వెంటనే టిడిపి నాయకులు సంబరాలు జరుపుకోవడం బీసీలను అవమానించడం కాక మరేంటని ధ్వజమెత్తారు. అదే మరో సామాజిక వర్గానికి చెందిన వారిని ఇలా తొలగిస్తే సంబరాలు జరుపుకునే వారని ప్రశ్నించారు. లక్కిరెడ్డిపల్లె ప్రాంతంలో ఎమ్మెల్యే మాధవి రెడ్డి, అమె భర్త శ్రీనివాస్ రెడ్డిల కీర్తి కిరీటాలు అందరికీ తెలిసిందేనని, అలాంటి విధానాల్ని ఇక్కడ అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. కేవలం బహుజనులపై కక్ష సాధింపులకు పాల్పడటం, వేధింపులకు పాల్పడడం తోనే ఎమ్మెల్యే మాధవి రెడ్డి, ఆమె భర్త శ్రీనివాసులురెడ్డిలు కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటివి మానుకొని ఇప్పటికైనా పాలనపై దృష్టి సారించాలని వేరే విధానాలను చేసిన కడప ప్రజలు ఇక భవిష్యత్తులో వీరిని గెలిపించ ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు ఈ సమావేశంలో అఖిలభారత అంబేద్కర్ ఎపి రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడు డాక్టర్ పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిడ్డల విద్యకు సీఎం చంద్రబాబు బలమైన పునాదులు వేస్తున్నారన్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత





విజయవాడ, (కదిలించే వార్త) మే 15: గురువారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో టెన్త్, ఇంటర్ ఫలితాల్లో లో ఉత్తమ ప్రతిభ చాటిన ఎంజేపీ, బీసీ హాస్టళ్లకు చెందిన బీసీ విద్యార్థుల సత్కార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత టెన్త్, ఇంటర్ లో స్టేట్ టాపర్లగా నిలిచిన ఎంజేపీ, బీసీ హాస్టళ్లకు చెందిన 22 మంది బీసీ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు, మెమోంటోలు మంత్రి చేతుల మీదుగా అందజేత వారితో పాటు ఎంజేపీ, బీసీ హాస్టళ్లకు టెన్త్, ఇంటర్ లో అత్యధిక మార్కులు సాధించిన మరో 163 మంది విద్యార్థులకు మెమోంటోలు, సర్టిఫికెట్ల ప్రదానం చేసిన మంత్రి సవిత 200 మంది బీసీ విద్యార్థులకు ఎస్.ఆర్. చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సొంత నిధులతో కాలేజీ బ్యాగ్ లు, సర్టిఫికెట్ల ఫైల్ ఫోల్డర్లను పంపిణీ చేసిన మంత్రి సవిత జూన్ నుంచి బీసీ హాస్టల్ విద్యార్థులకు సన్న బియ్యం భోజనం అందించనున్నామన్న మంత్రి సవిత బీసీ విద్యార్థులకు ఆరోగ్య భద్రతతో పాటు నాణ్యమైన విద్య అందించడమే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం మెగా డీఎస్సీ, సివిల్ సర్వీసెస్ కోసం బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందజేస్తున్నాం : మంత్రి సవిత ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, ఎంజేపీ కార్యదర్శి మాధవీలత, పలువురు బీసీ సంక్షేమ శాఖ అధికారులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గవర్నర్ పర్యటన కోసం పక్కాగా ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం,(కదిలించే వార్త) మే 15: రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అనంతపురం జిల్లా పర్యటన కోసం పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. గౌరవ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ గారు జిల్లా పర్యటన సందర్భంగా గురువారం అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో సంబంధిత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 17వ తేదీన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అనంతపురం నగరంలోని జేఎన్టీయూలో నిర్వహించే స్నాతకోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారని, రాష్ట్ర గవర్నర్ పర్యటనకు సంబంధించి ఆర్.అండ్.బి అతిథి గృహంలో అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. అతిథి గృహం పరిశుభ్రంగా, చూసేందుకు అందంగా ఉండాలని, మెయింటెనెన్స్ బాగుండాలని, సోఫాలు, ఫర్నిచర్, ఏసిలు మరమ్మతులు చేయాలని, నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని, విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని



ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఆర్డిఓ కేశవ నాయుడు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్మోహన్, ఆర్.అండ్.బి డిఈ కాటమయ్య, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, ఏడిఎస్ఓ జగన్ మోహన్ రావు, తహసీల్దార్లు హరికుమార్, బ్రహ్మయ్య, రియాజ్ భాష, ఆర్ఐ సందీప్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డెంగీ వ్యాధి అవగాహన-బ్యానర్, గోడపత్రిక ఆవిష్కరణ

డెంగీ వ్యాధి పై అవగాహన కల్పించండి .

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి :డాక్టర్ ఈ బి దేవి



అనంతపురం(కదిలించే వార్త) మే 15: జాతీయ డెంగ్యూ దినోత్సవం మే 16 పురస్కరించుకొని ఈరోజు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి ,జిల్లా మలేరియా అధికారి డి. ఓబులు బ్యానర్, గోడ పత్రికను ఆవిష్కరింప చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ మలేరియా విభాగం లో పనిచేయుచున్న సబ్ యూనిట్ ఆఫీసర్లు,సూపర్వైజర్లు, పీహెచ్సీల సిబ్బంది ఈ వర్షాకాల సీజన్ ప్రారంభానికి ముందే ముందస్తు జాగ్రత్తలు చేపట్టి డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించి డెంగ్యూ వ్యాధిని కట్టడి చేయాలని సూచించారు. మలేరియా విభాగాధిపతి ఓబులు మాట్లాడుతూ లోలయింగ్ ప్రాంతాలను గుర్తించి లార్వాలను నాశనం చేయడం, దోమల ఉత్పత్తిని తగ్గించడం, ఫ్రైడే డ్రై డే,వెక్టార్ కంట్రోల్ హైజిన్ కార్యక్రమాలను



ప్రజలలోకి విస్తృతంగా తీసుకొని వెళ్లడం ద్వారా డెంగీ వ్యాధి ప్రబలకుండా చేయవచ్చునని తెలియజేశారు. రేపు మే 16 జాతీయ డెంగ్యూ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాల యందు అవగాహన కార్యక్రమాలు చేపట్టి డెంగ్యూ వ్యాధిని గురించి వివరించి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ పి.యుగంధర్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ నారాయణస్వామి,డాక్టర్ విష్ణుమూర్తి,డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ, డిప్యూటీహెచ్ఈఓ గంగాధర్, ఆఫీసు సూపరిండెండెంట్ శ్రీలత, సబ్ యూనిట్ అధికారి మద్దయ్య,సూపర్వైజర్లు నూరు బాషా, శ్రీధర్ మూర్తి,రమేష్, లోకేశ్వర్ రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ ఎన్ఆర్ఐ గ్లోబల్ కనెక్ట్ పర్యటనకు ఆక్లాండ్ లో ఘన స్వాగతం




ఆక్లాండ్, (కదిలించే వార్త) మే 15: వైఎస్సార్సీపీ ఎన్ఆర్ఐ విభాగ గ్లోబల్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి నేడు న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు వైఎస్సార్సీపీ న్యూజిలాండ్ కన్వీనర్ బుజ్జిబాబు నెల్లూరు, కో-కన్వీనర్లు ఆనంద్ ఎద్దుల, సమంత్ దేగపూడి గార్ల నేతృత్వంలో న్యూజిలాండ్ టీం ఘన స్వాగతం పలికింది. ఈ పర్యటనలో భాగంగా మే 17న ఆక్లాండ్ లో గ్లోబల్ కనెక్ట్ మీటింగ్ నిర్వహించనున్నారు. ఈ మీటింగ్ లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన ప్రజా పాలనా తత్వాన్ని, అభివృద్ధి విజయాలను ప్రపంచం దృష్టికి తీసుకెళ్లే దిశగా చర్చించనున్నట్టు ఆలూరు సాంబశివా రెడ్డి తెలిపారు.



# అత్తా కోడళ్లంటే ఎలా ఉంటారు.?

తెలుగు సీరియల్స్‌లో చూపించినట్లు

నిత్యం ఘర్షణలు.. కక్షలు.. పోటీతత్వమే గుర్తుకొస్తుంది కదా.?

కానీ బాలీవుడ్ నటి సమీరా రెడ్డి.. వాళ్లత్తమ్మ మంజ్రీ వార్డే..

ఈ స్టీరియోటైప్‌లను తుంగలో తొక్కి

ఏంటి స్వాతి రెడ్డి పాటలో ఇంత మీనింగు ఉందా.. వామ్మో కళ్లల్లో నీళ్లు తెప్పించేసారు భయ్యా.. మీనింగ్ తెలిస్తే సచ్చిపోతాం ప్రేమ.. గౌరవం.. సహకారంతో నిండిన ఒక అద్భుతమైన బంధాన్ని నిర్మిస్తున్నారు. ట్రెండ్‌ను ఫాలో అవడం కాదు.. కొత్త ట్రెండ్‌ను సెట్ చేస్తున్న ఆధునిక అత్తా కోడళ్ల కథా కమామీషు.. లెట్స్ ాలో.!! ఈ జిరాక్స్ షాపు ఓనర్ తెలివితేటలు చూస్తే షాక్ అవ్వాల్సిందే.. ఇది ఎక్కడి పబ్లిసిటీ రా బాబు.. అసలు తగ్గేదేలే "అత్తమీది కోపం దుత్తమీద చూపించే కోడలు".. "కోడలు గృహ ప్రవేశంతో గంగా ప్రవేశం చేసే అత్త".. వంటి సామెతలు ఎన్నో విన్నాం. కానీ.. ఇక్కడ చెప్పుకోబోయే అత్తా కోడళ్లు అలా కాదు. వాళ్లెవరో అనామకులు కూడా కాదు. బాలీవుడ్ హీరోయిన్.. టాలెస్ట్ ఉమన్ సమీరా రెడ్డి అత్తాకోడళ్ల ముచ్చట.వావ్.. అచ్చం మనిషి మెదడులా ఆలోచించే కంప్యూటర్.. అమెరికన్ పరిశోధకుల సరికొత్త ఆవిష్కరణ!సాసీ సాసూ.. మెస్సీ మామా.. సమీరా వాళ్ల అత్త మంజ్రీ వార్దే వయసు 75 సంవత్సరాలు. ఆ వయసులో ఎలా ఉంటారో తెలుసు కదా? కానీ మంజ్రీ చాలా అప్డేటెడ్. ఈ తరం అమ్మాయిల్లా ఉంటుంది. చాలా యాక్టివ్ కూడా. ఒక రకంగా ఆమె ఒక మోడ్రన్ అత్త. సమీరా గురించయితే మనకు తెలిసిందే. వీళ్లిద్దరూ ఇన్‌స్టాగ్రామ్‌లో మంచి కంటెంట్‌తో సందడి చేస్తుంటారు. "సాసీ సాసూ.. మెస్సీ మామా"గా న్‌స్టాలో ఫేమస్ వీళ్లు. మ్యాచింగ్ డ్రెస్ వేసుకోవడం నుంచి ఫుట్‌బాల్‌పై బాండింగ్ వరకు అత్తా కోడళ్లు అనేకన్నా ఫ్రెండ్స్ అనే విధంగా ఉంటాయి వీరి యాక్టివిటీస్. సమాజం మెప్పు కోసం కాకుండా వ్యూయర్స్ మొఖమ్మీద చిరునవ్వు కోసమే వీరి కంటెంట్ ఉంటుంది.





## స్కైలాబ్.. మానవ సంబంధాలను ఏకం చేసిన ఉపగ్రహం సమీరా సంతోషం

మంజ్రీ వార్దే పెద్దగా బయట కనిపించే వ్యక్తి కాదు. కానీ కొవిడ్-19 తనలోని కొత్త కోణాన్ని ప్రపంచానికి పరిచయం చేసింది. సమీరాకు షూట్స్ లేవు. మంజ్రీకి వేరే పనులు లేవు. ఇంట్లో ఇద్దరూ ఖాళీగా టీవీలో సీరియల్స్ చూసుకుంటూ ఎన్నిరోజులు కూర్చుంటారు.? అందుకే అత్తను డ్యాన్సు చేయమని సమీరా కోరింది. ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా ఈ వయసులో అద్భుతమైన డ్యాన్స్ చేసి అదరగొట్టింది మంజ్రీ. కొత్త అంశాల పట్ల ఆమెకు ఆసక్తి ఎక్కువట. అప్పట్లో ఈ వీడియోతో ఇంటర్నెట్ సంచలనంగా మారిపోయింది. ఒక్క వీడియోతో 1,00,000 ఫాలోవర్లు వచ్చారు. సమీరా ఆనందంతో ఉప్పొంగిపోయింది.

## వ్యక్తిత్వాలు వేరైనా..

సమీరా.. మంజ్రీ వ్యక్తిత్వాలు భిన్నమైనవి. మంజ్రీకి స్పైసీ ఫుడ్ అంటే ఇష్టం. సమీరాకు అది నచ్చదు. మంజ్రీ లౌడ్ సంగీతాన్ని ఇష్టపడుతుంది. సమీరా శాంతమైన రాగాలను కోరుకుంటుంది. మంజ్రీ రంగు రంగుల దుస్తులు ధరిస్తే.. సమీరా మోనోక్రోమ్‌ను ఎంచుకుంటుంది. కానీ ఈ వ్యతిరేకతలను అధిగమించి వారి బంధం కొనసాగుతుంది. ఒకరి ఇష్టాలను మరొకరు గౌరవిస్తారు. 60 ఏళ్ల వయసులో మోడలింగ్ ప్రారంభించిన మంజ్రీ.. స్త్రీ స్వాతంత్ర్యం.. ప్రసావనంతర డిప్రెషన్ వంటి అంశాలపై గట్టిగా నిలబడ్డ సమీరా.. ఒకరికొకరు ధైర్యంగా ఉంటూ ఐక్యతను చాటుతున్నారు.

## నీకు నేను.. నాకు నువ్వూ..

ఇంటికొచ్చిన అతిథులకు సమీరా వంట చేసిపెట్టదు. చాక్లెట్.. ఆల్మండ్ ప్రాలిన్ డిసర్ట్‌ను మాత్రం వడ్డిస్తుంది. ఎందుకంటే ఆమెకు వంట చేయడం పెద్దగా రాదు. మంజ్రీ తనను అర్థం చేసుకొని అన్నీ తానే చేసిపెడుతుంది. "పెళ్లయ్యాక వంట రాదా.. అమ్మాయిలు వంట చేయపోతే ఎలా" అని ఎప్పుడూ అనలేదు. "ఇష్టమైతే చేయొచ్చు.. లేకపోతే లేదు" అని అంటుంది మంజ్రీ. ఒకరికొకరు పరస్పర సహకారంతో ముందుకు వెళ్తున్నారు. ఒకరి బలహీనతను మరొకరు అర్థం చేసుకుంటారు. "స్త్రీ జనోద్ధరణ అనేది స్పీచులిస్తే జరగదనీ.. అది ముందు మన ఇంటి నుంచే మొదలవ్వాలని" ఇద్దరూ అంటున్నారు.

## మనం మనలా ఉండాలి..

ప్రసవానంతరం సమీరా ఆత్మ విశ్వాసం కోల్పోయింది. బరువు విపరీతంగా పెరిగింది. సమాజం ఆమె గురించి రకరకాలుగా మాట్లాడింది. ఆమె డిప్రెషన్లోకి వెళ్లిపోయింది. అప్పుడు మంజ్రీయే సమీరాకు ధైర్యం చెప్పింది. "ఇది తాత్కాలికం. మనం సమాజం ఆశించే రూపంలో ఉండాల్సిన అవసరం లేదు. ఆత్మ విశ్వాసం ఒక్కటే మనల్ని ముందుకు నడిపిస్తుంది" అని వెన్నుతట్టి ప్రోత్సహించింది. ఇప్పుడు వీళ్లిద్దరూ గోవాలోని తమ ఇంట్లో ప్రకృతి మధ్యన ఒకరికొకరు సలహాలిస్తూ గడుపుతున్నారు. కొత్త కొత్త కంటెంట్ ఇస్తూ స్త్రీ స్వతంత్ర్యం.. ఆత్మవిశ్వాసం సందేశాన్నిస్తూ అత్తా కోడళ్లకు సరికొత్త అర్థాన్ని చెప్తున్నారు.




## ఓటీటీకి వచ్చేసిన.. బసిల్ జోసెఫ్

# వెరైటీ డార్క్ కామెడీ థ్రిల్లర్! ఎలా ఉందంటే



సరిగ్గా నెల రోజుల క్రితం మలయాళంలో థియేటర్లలో విడుదలై మిక్సడ్ టాక్ తెచ్చుకుని రూ.20 కోట్లు కలెక్ట్ చేసిన డార్క్ కామెడీ థ్రిల్లర్ చిత్రం మరణ మాస్ వరుస హిట్ చిత్రాలతో దూసుకుపోతున్న బసిల్ జోసెఫ్ హీరో. ఇప్పటికే ఈ సంవత్సరం ప్రవింకూడు షప్పు పొన్‌మ్యాన్ వంటి రెండు వైవిధ్యభరిత చిత్రాలతో మెప్పించిన బసిల్ జోసెఫ్ ఈ చిత్రంలో మరో కొత్త పాత్రలో కనిపించడం విశేషం. ఇప్పుడు ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్‌కు వచ్చేసింది.మలయాళ అగ్ర హీరో టొవినో థామస్ నిర్మించిన ఈ మూవీలో రాజేష్ మాధవన్, అనిష్మా అనిల్ కుమార్, సురేష్ కృష్ణ, సిజు సన్నీ, బాబు ఆంటోని కీలక పాత్రల్లో నటించగా శివప్రసాద్ దర్శకత్వం వహించాడు. ఇక కథ విషయానికి వస్తే.. కేరళలోని ఓ విలేజ్‌లో ఓ వ్యక్తి ఊర్లో వయసు మళ్లిన వారిని చంపి వారి నోట్లో అరటి పండు పెట్టి వదిలేసి పోతుంటాడు. దీంతో ఆ ఊర్లో భయాందోళనలు ఉంటాయి. మరోవైపు పోలీసులు హంతకుడి కోసం వెతికే పనిలో ఉంటూ అతనికి బనానా కిల్లర్ అని పేరు పెపడతారు. మరోవైపు హీరో (లూక్) చేసే పనుల వల్ల ఆ ఊరు జనం విసుగు చెంది తలా కొంత డబ్బు జమ చేసి లూక్‌ను విదేశాలకు పంపాలని అన్ని సిద్ధం చేసి ఫ్లైట్ టికెట్ సైతం బుక్ చేసి ఉంచుతారు. అదే సమయంలో లూక్‌కు లవర్ బ్రేకప్ చెబుతుంది. అయితే ఓ రాత్రి లుక్ లవర్ బస్సులో వెళ్తుండగా ఓ కొంటె వృద్ధుడు అసభ్యంగా ప్రవర్తించంగా తన దగ్గర ఉన్న పెప్పర్ స్ప్రే చేస్తుంది. దాంతో ఆ ముసలి వ్యక్తి మరణిస్తాడు. ఆ సమయంలో బస్సులో డ్రైవర్, కండక్టర్‌తో పాటు అసలు సీరియల్ కిల్లర్ కూడా ఉంటాడు. కాసేపటికి లూక్ ఆ బస్సులోకి వస్తాడు. వారంతా కలిసి డెడ్ బాడీని ఎవరికి తెలియక ముందే అక్కడి నుంచి మాయం చేయాలని స్మశానికి తీసుకెళతారు. కానీ అక్కడ చనిపోయిన ముసలి వ్యక్తి తన చిన్నప్పుడు తప్పిపోయిన తండ్రి అని బస్సు కండక్టర్ గుర్తించి అక్కడ పూడ్చడానికి ఒప్పుకోడు. తిరిగి మరో ప్రాంతానికి బయలుదేరుతారు. కానీ నిమిషనిమిషానికి పరిస్థితులు చేజారుతుండడంతో అసలు సీరియల్ కిల్లర్ బస్సులోనే ఉన్నాడని గుర్తించే సమయానికి ఆ కిల్లర్ ఆ డెడ్‌బాడీతో వారికి చెప్పకుండా వెళ్లిపోతాడు. ఆ డెడ్ బాడీకి హీరో షర్టు ఉండడంతో ఎక్కడ దొరికిపోతామోనని ఆ కిల్లర్ కోసం వెతుకుతుంటారు, మరోవైపు హీరోనే కిల్లర్ అంటూ ప్రకటించి పట్టిస్తే 10 లక్షలు ఇస్తామంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేయడంతో చాలామంది హీరో కోసం వెతుకుతూ ఉంటారు. ఈక్రమంలో హీరో గ్యాంగ్ సీరియల్ కిల్లర్‌ను పట్టుకుందా, ఆ కిల్లర్ డెడ్‌బాడీని ఎందుకు కిడ్నాప్ చేశాడు, పోలీసులు ఏం చేశారనే ఆసక్తికరమైన కథకథనాలతో సాగుతుంది. సినిమాలో ఎక్కడా అసభ్యత, అశ్లీలత ఎక్కడా లేవు ఇంటిల్లిపాది హాయిగా కలిసి చూసేయవచ్చు. ఓ ఐదారు పాత్రల చుట్టూనే సినిమా తిరుగుతూ ఆకట్టుకుంటుంది. అక్కడక్కడ బాగా లాగ్ చేసినా ఓ వైరైటీ సినిమా చూసిన ఫీలింగ్ ప్రతి ఒక్కరికీ వస్తుంది. అయితే.. చాలామందికి సినిమా ఎక్కడ కష్టమే. మలయాళీలకు తగ్గట్టుగా వారికి నచ్చేవిధంగా, అక్కడి సామాజిక పరిస్తితులపై అవగాహాన ఉన్నవారికి సినిమా బాగా అర్థమయ్యే అవకాశాలు ఉంటాయి. ముఖ్యంగా పోలీసాఫీసర్ ఇంట్రడక్షన్ సీన్‌లో ఓ లెవల్‌లో బిల్డప్ ఇచ్చి చివరకు తన కుక్క తప్పిపోయిందని ఏడ్చే సీన్ సినిమాకే హైలెట్. ఇక హీరో, విలన్, పోలీస్ ఆఫీసర్ల క్యారెక్టర్ల ఎంపిక కూడా అలానే ఉంటుంది. సునిశిత హాస్యం ఉంటూనే దాని వెనకాల మరెవరినో రోస్టింగ్ చేసినట్లు ఉంటుంది. ఈ సినిమా ఇప్పుడు సోనీ లివ్ ఓటీటీలో మలయాళంతో పాటు తెలుగు ఇతర దక్షిణాది భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. కాస్త డిఫరెంట్ సినిమా చూడాలనుకునే వారు ఈ వెకెండ్ మీ వాచ్ లిస్టులో ఈ ఈ మరణ మాస్ చిత్రం పెట్టుకోవచ్చు.




# మేం ఫోకస్ చేస్తే మాకు పోటీ ఎవరు.? సీనియర్ హీరోయిన్ల దండయాత్ర..





గ్యాప్ ఇచ్చాం కదా అని మ్యాప్‌లో కనబడకుండా పోతాం అనుకుంటున్నారేమో..? ఒక్కసారి మేం ఫోకస్ చేస్తే మాకు పోటీ ఇచ్చేదెవరు.. ఎదురు నిలబడేదెవరు అంటున్నారు సీనియర్ హీరోయిన్లు. వాళ్లు అంటున్నారని కాదు గానీ.. నిజంగానే సీనియర్స్ అంతా టాలీవుడ్‌పై మూకుమ్మడి దండయాత్ర చేస్తున్నారు. మరి వాళ్ల కాన్ఫిడెన్స్ ఏంటో ఎక్స్‌క్లూజివ్‌గా చూద్దామా..? సీనియర్ హీరోయిన్లంతా మరోసారి తమ తడాఖా చూపించడానికి రెడీగా ఉన్నారు. కాస్త గ్యాప్ ఇచ్చినట్లే కనిపిస్తున్నారు గానీ ఒక్కొక్కరి ప్లానింగ్ మాత్రం నెక్ట్స్ లెవల్‌లో ఉంది. పుష్ప 2 తర్వాత చిన్న బ్రేక్ ఇచ్చిన రష్మిక.. గాళ్ ఫ్రెండ్, రెయిన్ బో లాంటి ఫీమేల్ సెంట్రిక్ లతో రానున్నారు. వీటితో పాటు విజయ్ దేవరకొండతో ఓ చేయనున్నట్లు తెలుస్తుంది. సమంత సైతం చాలా రోజుల తర్వాత టాలీవుడ్‌పై ఫోకస్ పెంచేసారు. నిర్మాతగా చేసిన తొలి శుభం మొన్న మే 9న విడుదలైంది. ఈ చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగానే తెలుగులో ఇకపై గ్యాప్ లేకుండా నటిస్తానన్నారు స్యామ్. కథల కోసం చూస్తున్నట్లు తెలిపారు. సొంత ప్రొడక్షన్‌లో చేస్తున్న మా ఇంటి బంగారం షూటింగ్ త్వరలోనే మొదలు కానుంది. నయనతార రేసులో లేనట్లే కనిపిస్తారు గానీ ఈమె వస్తే మిగిలిన హీరోయిన్స్ అంతా సైడ్ ఇవ్వాల్సిందే. చిరంజీవి, అనిల్ రావిపూడి లో ఈమె హీరోయిన్‌గా నటిస్తున్నారు.. ఈ కోసం 15 కోట్ల వరకు పారితోషికం అందుకుంటున్నారని తెలుస్తుంది. ఇదే చెప్తుంది నయన్ రేంజ్ ఏంటనేది..? రెండేళ్లకో చేసినా నయనతార క్రేజ్ అలా ఉంటుంది మరి. త్రిష కూడా తెలుగులో బిజీగానే ఉన్నారు. చిరంజీవి విశ్వంభరలో హీరోయిన్‌గా నటిస్తున్నారు ఈ బ్యూటీ. దాంతో పాటు మరో కోసం చర్చలు జరుగుతున్నాయి. త్వరలోనే దీనిపై పూర్తి క్లారిటీ రానుంది. ఇక మృణాళ్ ఠాకూర్ కాస్త గ్యాప్ తీసుకుని అల్లు అర్జున్ ఫైనల్ చేసారు. వీళ్ళతో పాటు అనుష్క ఘాటీతో కమ్ బ్యాక్ ఇవ్వనున్నారు. మొత్తానికి సీనియర్ హీరోయిన్స్ అంతా సాలిడ్ కమ్ బ్యాక్ ప్లాన్ చేస్తున్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710